K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground,
Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 191, పేజీలు - 09
సోమవారం, అక్టోబర్ 09, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## హంగ్ వస్తే
# అధికారం ఎవరిది.?



- రాజకీయ విశ్లేషకులకు అందని గెలుపు అంచనాలు
- హంగ్ వైపే రాజకీయ పార్టీల అంచనాలు
- సర్వేలకు చిక్కని ఓటర్ నాడీ
- హంగ్ వస్తే గందరగోళ పరిస్థితులు తప్పవా
- హంగ్ ఏర్పడితే ఎవరు ఎవరితో కలవన్నున్నారు - ఏ పార్టీది అధికారం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది ఎప్పటికప్పుడు రాజకీయ అంచనాలు తారుమారు అవుతున్నాయి. ఇప్పటికే పలు సర్వేలు గెలుపు ఓటములను అంచనా వేస్తు తమ సర్వే ఫలితాలను ప్రకటిస్తు రాజకీయ వేడిని సృష్టిస్తున్నాయి. అయితే ఎన్ని సర్వేలు వచ్చిన అధికారంలోకి వచ్చే పార్టీ విషయంలో అంచనాలు మాత్రం అందడం లేదు. ఎందుకంటే కొన్ని సర్వేల ఫలితాలు అధికార బీఆర్ఎస్ కు అనుకూలంగా వెలువడుతుంటే మరికొన్ని సర్వేలు కాంగ్రెస్ కు అనుకూలంగా కనిపిస్తున్నాయి. ఇలా సర్వే సంస్థలు ఏ పార్టీకి స్పష్టమైన గెలుపును కట్టబెట్టడం లేదు. ఇక రాజకీయ విశ్లేషకులు సైతం స్పష్టమైన గెలుపును అంచనా వేయలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజల తీర్పు ఈసారి భిన్నంగా ఉండబోతుందా అనే సందేహాలు వ్యక్తమౌతున్నాయి. అందులో భాగంగానే హంగ్ రావచ్చనే అభిప్రాయాన్ని కొంతమంది నేతలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఒకవేళ హంగ్ ఏర్పడితే ఇతర పార్టీల మద్దతు తప్పనిసరి, ప్రస్తుతం రేస్ లో ఉన్న ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ లు బద్ద శతృత్వం కలిగిన పార్టీలుగా కత్తులు దూసు కుంటున్నాయి. బీఆర్ఎస్ బీజేపీ మధ్య అంతర్గత పొత్తు ఉందని కాంగ్రెస్ విమర్శిస్తుంటే లేదు కాంగ్రెస్ బీజేపీ మధ్యనే పొత్తు కొనసాగుతోందని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు.ఇక బీజేపీ నేతలెమో కాంగ్రెస్ బీఆర్ఎస్ కు దోస్తీ అని చెబుతున్నారు. ఇలా మూడు పార్టీలు త్రిముఖంగా ఒకరి వైపు మరొకరు వేలెత్తి చూపించు కుంటున్నాయి.ఈ నేపథ్యంలో ఒకవేళ హంగ్ ఏర్పడితే రాజకీయాలు ఆసక్తికరంగా మారే

6లో ▶

## తెలంగాణలో రాహుల్ గాంధీ
# బస్సు యాత్ర

- తెలంగాణలో ఎన్నికల వాతావరణం
- సమాయత్తమవుతున్న ప్రధాన పార్టీలు
- మూడు రోజుల పాటు పాల్గొననున్న రాహుల్
- షెడ్యూల్, రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్న నేతలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికల హడావుడి జోరందుకుంది. రేపో మాపో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం కూడా ఉంది. ఈ క్రమంలోనే ప్రధాన పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ప్రకటించి బహిరంగ సభలతో దూసుకుపోతుండగా కాంగ్రెస్ కూడా గేరు మార్చనుంది. ఈసారి ఎలాగైనా తెలంగాణలో అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూరుతున్న కాంగ్రెస్ ఇప్పటికే ఆరు గ్యారెంటీలను ప్రకటించి ప్రజల్లో ఓ చర్చకు అంకురార్పణ చేసింది. కాగా ఆ ఆరు

6లో ▶

## కండువా మార్చినంత ఈజీగా పార్టీలు మారుతున్నారు

- పార్టీ మారితే పదవికి రాజీనామా చేయలన్న వెంకయ్య నాయుడు
- కండువాలు మార్చినంత సులభంగా పార్టీలు మారుతున్నారని వెల్లడి
- ఒకే పార్టీలో ఉండి నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడాలని పిలుపు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కోట్లు లేకపోతే ఓట్లు రావన్న పరిస్థితి ప్రస్తుత రాజకీయాల్లో ఏర్పడిందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు. ఈ దుస్థితి మారాల్సిన అవసరం ఉందన్నారు. అయితే. భుజం మీద కండువా

6లో ▶

# ఢిల్లీ టు అమరావతి లెక్క క్లియర్

## జగన్‌తో నో కాంప్రమైజ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వై నాట్ 175. ముఖ్యమంత్రి జగన్ నినాదం ఇదే. జగన్ ఓటమే లక్ష్యంగా టీడీపీ, జనసేన ఒక్కటయ్యాయి. బీజేపీ వైఖరి పైన స్పష్టత రావాల్సి ఉంది. ఇదే సమయంలో ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ పర్యటన జరిగింది. చంద్రబాబు అరెస్ట్ పొత్తులతో వైసీపీ టార్గెట్ రాజకీయం నడుస్తోంది. కానీ, ముఖ్యమంత్రి నో కాంప్రమైజ్ అంటున్నారు. ఎన్నికల సమరశంఖం పూరించేందుకు సిద్దమయ్యారు. పార్టీ నేతల సమక్షంలో కీలక నిర్ణయాలకు సిద్దమయ్యారు.

### మారుతున్న సమీకరణాలు

చంద్రబాబు అరెస్ట్ తరువాత ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. టీడీపీ, జనసేన పొత్తు ఖాయమైంది. రెండు పార్టీలు సీఎం జగన్ ఓటమి లక్ష్యంగా అడుగులు వేస్తున్నాయి. ఇందు కోసం బీజేపీ కూడా తమతో కలిసి రావాలని కోరుకుంటున్నాయి. తమతో మైత్రి కొనసాగిస్తూ టీడీపీతో పవన్ పొత్తు ప్రకటపైన బీజేపీ ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో, తన ప్రకటన వెనుక కారణాలను వివరిస్తానంటూ పవన్ ఒక విధంగా నచ్చ చెప్పే ప్రయత్నం ప్రారంభించారు. అటు చంద్రబాబు కేసులపైన కోర్టులో విచారణ సాగుతోంది. అరెస్ట్ అక్రమం రాజకీయ వేధింపులు అంటూ టీడీపీ ప్రచారం చేస్తోంది. చంద్రబాబు అరెస్ట్ ఎన్నికల వేళ తమకు

6లో ▶

## కేసీఆర్ ది వందేళ్ల
# ముందు చూపు

- హైదరాబాద్ నగరాభివృద్ధికి కారణం అదే
- కేసీఆర్ వల్లే హైదరాబాద్ విశ్వనగరం అయిందన్న కేటీఆర్
- తమ ప్రభుత్వ సమగ్ర అభివృద్ధి వ్యూహం పనిచేస్తోందని వెల్లడి
- మున్ముందు హైదరాబాదులో మరింత అభివృద్ధి కనిపిస్తుందని స్పష్టీకరణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వందేళ్ళ ముందు చూపుతో సీఎం కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్ల హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా అవతరించిందని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ట్విట్టర్లో వెల్లడించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రహదారి వ్యవస్థలో మార్పులు, మెట్రో రైలు, మౌలిక వసతుల కల్పన, ప్రగతిశీల పారిశ్రామిక విధానం ఆవిష్కరణలకు అనువైన వాతావరణం హరితహారం ఇలా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాల వల్ల రాష్ట్రానికి గుండె కాయవంటి హైదరాబాద్ నగరం మన పెన్నాడు చూడని అభివృద్ధి సాధించిందని సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ను రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. నగరవాసులకు ఓ వైపు

6లో ▶

## బీజేపీ చీఫ్ కు తేల్చి చెప్పిన రాములమ్మ
### - వాట్ నెక్స్ట్.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. దీంతో పార్టీలు అప్రమత్తం అవుతున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు పైన కసరత్తు చేస్తున్నాయి. బీఆర్ఎస్ ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక పూర్తి కావటంతో ప్రచారం మొదలు పెట్టి మేనిఫెస్టో పైన ఫోకస్ చేసింది. ఈ సమయంలోనే బీజేపీలో కొంత కాలంగా అసంతృప్తి తో ఉన్న విజయశాంతి తాజాగా పార్టీ చీఫ్ నడ్డా ముందు తన ఆలోచన బయట పెట్టారు.

### మారుతున్న లెక్కలు

ఎన్నికలకు సిద్దం అవుతున్న వేళ తెలంగాణ బీజేపీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు పార్టీ నాయకత్వానికి మింగుడు పడటం లేదు. పార్టీలో కీలకంగా వ్యవహరించిన నేతలే ఇప్పుడు దూరంగా ఉంటున్నారు. ప్రధాని మోదీ రెండు రోజుల గ్యాప్ తో రాష్ట్రంలో పర్యటించారు. తెలంగాణకు సంబంధించి వరాలు ప్రకటించారు. ప్రధాని సభకు కొందరు పార్టీ ముఖ్య నేతలు దూరంగా

6లో ▶

## పొత్తు ముంచినా, తేల్చినా
# ఆ ఇద్దరిపైనే బాధ్యత


**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. టీడీపీ, జనసేన ఎన్నికల్లో కలిసి పోటీకి నిర్ణయించాయి. బీజేపీ తమతో కలిసి రావాలని కోరుకుంటున్నా సాధ్యమయ్యేలా కనిపించటం లేదు. దీంతో, సీఎం జగన్ ను ఓడించటమే లక్ష్యంగా ఎన్నికల సమరానికి టీడీపీ జనసేన సిద్దం అవుతున్నాయి. ఇందు కోసం రెండు పార్టీల నుంచి నేతలతో కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటుకు రంగం సిద్దమైంది. మొత్తం 12 మంది సభ్యుల తో ఈ సమన్వయ కమిటీ ప్రకటించనున్నారు.

### మారుతున్న లెక్కలు

చంద్రబాబు అరెస్ట్ పవన్ కల్యాణ్ పొత్తు ప్రకటనతో రాజకీయం కొత్త టర్న్ తీసుకుంది. టీడీపీ బలహీనంగా ఉందనే అభిప్రాయం ఉందని టీడీపీ, జనసేన కలిసి జగన్ ను ఎదుర్కోవాల్సి ఉందని పవన్ తాజాగా తన వారాహి యాత్ర సభలో పిలుపునిచ్చారు. రెండు పార్టల నేతలు కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. పార్టీ పరంగా అమలు చేయాల్సిన ఉమ్మడి

6లో ▶

# నేడే తీర్పు, సర్వత్రా ఉత్కంఠ



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** స్కిల్ కేసులో అరెస్టయిన టీడీపీ అధినేత చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ నేడు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై సీఐడీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని చంద్రబాబు తన క్వాష్ పిటిషన్ లో పేర్కొన్నారు. ఇటీవల ఈ పిటిషన్ లో వాదనలు విన్న జస్టిస్ అనిరుధ్ బోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. దాంతో, సుప్రీంకోర్టులో నేటి విచారణపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అటు, బెయిల్ కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ పైనా, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లపైనా విజయవాడ ఏసీబీ

6లో ▶

# 62 పేర్లతో ఫస్ట్ లిస్ట్.?
### - రెండు టికెట్ల లొల్లి లేనట్టేగా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికల హడావుడి జోరందుకుంది. రాష్ట్రంలో ఎన్ని పార్టీలున్నా పోటీ మాత్రం మూడు ప్రధాన పార్టీల మధ్యే జరగనుంది. అయితే ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పార్టీ తన గెలుపు గుర్రాలను ప్రకటించేసింది. కాగా ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థుల జాబితాలను సిద్ధం చేసి ప్రకటించేందుకు ముహూర్తం చూస్తున్నాయి. అయితే రేపో మాపో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండటంతో అభ్యర్థుల జాబితాను త్వరగా విడుదల చేయాలని యోచిస్తున్నాయి ప్రతిపక్షాలు. ఇందులో ప్రత్యేకంగా కాంగ్రెస్ ఇప్పటికే అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసింది. అయితే ఆ జాబితాపై తుది ఆమోదం పొందటంతోనే విడుదల చేసేందుకు చూస్తున్నారు నేతలు. కాగా పదో తారీఖున పొలిటికల్ అఫైర్స్ కమిటీ భేటీ జరనున్న

6లో ▶

## టీఎస్ఆర్టీసీ ఛైర్మన్‌గా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి బాధ్యతల స్వీకరణ
### - సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఛైర్మన్‌గా జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆర్టీసీకి మూడో ఛైర్మన్‌గా ముత్తిరెడ్డి నిలిచారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో, ముత్తిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఆర్టీసీ మరింత చేరువకావాలని, ప్రగతిపథంలో

6లో ▶

## బీజేపీ ప్రకటించే
# తొలి జాబితా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మరికొద్ది రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేసే పనిలో పడ్డాయి. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పార్టీ కొన్ని స్థానాలు మినహా తమ అభ్యర్థులను ప్రకటించగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల జాబితాను విడుదల చేసేందుకు సిద్ధమయ్యాయి. బీజేపీ తమ ఎమ్మెల్యే అభ్యర్థులను అక్టోబర్ నెలలో ప్రకటించే అవకాశం ఉంది. ఏకాభిప్రాయం కుదిరిన 40 మందితో కూడిన జాబితాను ఇప్పటికే రాష్ట్ర నాయకత్వం అధిష్టానానికి పంపింది. ఈ జాబితాను జాతీయ నాయకత్వం పరిశీలించిన తర్వాత స్వల్ప మార్పులతో అక్టోబర్ 15 లేదా 16న 38 మందితో కూడిన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయనున్నట్లు సమాచారం. మొత్తం మూడు జాబితాల్లో 119 మంది అభ్యర్థులను ప్రకటించనున్నట్లు బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా, బీజేపీ తొలి జాబితాలో 38 మంది అభ్యర్థుల పేర్లు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధిచిన పలువురు పేర్లు ప్రచారం జరుగుతున్నాయి. బీజేపీ అధికారికంగా ప్రకటించనప్పటికీ.. ఈ పేర్లే దాదాపు ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. అంబర్‌పేట నియోజకవర్గం నుంచి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పోటీ చేయనున్నారు. కరీంనగర్: బండి సంజయ్, హుజూరాబాద్: ఈటల రాజేందర్, ముషీరాబాద్ నుంచి బండారు విజయలక్ష్మి, సనత్‌నగర్: మర్రి శశిధర్ రెడ్డి, ఉప్పల్: ఎన్వీఎస్ ప్రభాకర్, మల్కాజిగిరి: రాంచందర్ రావు, ఖైరతాబాద్: చింతల రామచంద్రారెడ్డి, గోషామహల్:

6లో ▶

# రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) శేరిలింగంపల్లి పరిధిలో రైలు ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన లింగంపల్లి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,ఆదివారం ఉదయం చందానగర్ , లింగంపల్లి రైల్వే పోలిస్ స్టేషన్ లమధ్యలో రైలు పట్టాల పై ఓ గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉన్నట్లు రైల్వే పోలీసులకు సమాచారం అందింది. దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించి (35 ) వయస్సు ఉన్న ఓ వ్యక్తి శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు తరలించారు. మృతుడి ఆధారాలు ఏమి లభించక పోవడంతో పోలీసులు గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది

**- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

**- శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం పూర్తి సహకారం అందిస్తాం**

**- జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో శేరిలింగంపల్లి జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసే విధంగా, జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం స్థలాన్ని కేటాయించగా, ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ఆ స్థలంలో జర్నలిస్టు నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, జర్నలిస్టులతో కలిసి మొక్కలు నాటారు.



అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి పాల్గొన్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు ఎంతో కాలంగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. టియూడబ్ల్యూజే ఐజేయూ నాయకులు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పలు మార్లు తన దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలం ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, తన ఆదేశాలతో జర్నలిస్టులు ఎదురు చూస్తున్న సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో అధికారులను సమన్వయం చేసుకుంటూ శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం చందానగర్ లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం పూర్తి సహకారం అందజేస్తానని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం స్థలం కేటాయించాటనికి కృషి చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గాంధీ కి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల తరుపున ముఖ్యమంత్రి కి కూడా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నేతలు మారుతి సాగర్, మాధవ్ రెడ్డి, శేఖర్ సాగర్, విఠల్ రెడ్డి,తిరుపతి రెడ్డి,సలీమ్, గంట్ల రాజిరెడ్డి, రమేష్ సాగర్, వినయ్,వరుణ్, ప్రసాద్,శ్రీనివాస్,మల్లేష్, ప్రణయ్, కె.నాగమల్లేశ్వర్ రావు,అమృత్ గౌడ్,మెట్టు జగన్ రెడ్డి, ఖదీర్, లక్ష్మీనారాయణ,రవీందర్ రెడ్డి, పి. సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, లతో పాటు శేరిలింగంపల్లి పరిధిలోని జర్నలిస్ట్ నాయకులు, జర్నలిస్టులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి బీఆర్ఎస్ లో నిరసన సెగలు

**ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్**

**ఉద్యమకారులకు బీఆర్ఎస్ మొండిచెయ్యి**

**అవిర్భవం నుంచి పార్టీ జెండాలు మోసినా గుర్తించని వైనం**

**ఇతర పార్టీలనుంచి వచ్చిన వారికే పదవులా ?**



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అవిర్భవం నుంచి జెండాలు మోసిన ఉద్యమకారులకు పార్టీ మెండి చేయి చూపిస్తోందని ఉద్యమకారుడు యాప్రాల్ సాయికుమార్ విమర్శించారు.పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాయకుల అణిచివేతకు గురవుతునే ఉన్నామనీ ఉద్యమంలో పనిచేసి పార్టీ జెండాలు మోసిన వారిని గుర్తించకుండా ఇతర పార్టీలనుంచి వచ్చిన వారకే పదవులు కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో నామినేషన్ ఉపసంహరించుకోవాలని పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్ ,ఈటెల రాజేందర్, పద్మా దేవేందర్ రెడ్డి అప్పటి ఎమ్మెల్యే కనకారెడ్డి తో పాటు ఇంచార్జ్ గా వ్యవహరించిన పుట్ట మధుల సమక్షంలో తగిన నామినేటెడ్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరలేదు. తిరిగి అసెంబ్లీ ఎన్నికల సమయంలో మైనంపల్లి హనుమంతరావు నామినేటెడ్ పోస్ట్ ఇప్పిస్తామన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లయిన ఇంతవరకు తమకు తగిన గుర్తింపు లభించడంలేదన్నారు. ఉద్యమ నేతలను అణిచివేతకు గురిచేస్తూ వస్తున్నా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటునే ఉన్నామన్నారు. ఇప్పటికైనా తమకు తగిన గుర్తింపు ఇవ్వకపోతే తమ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉంటుందో ప్రకటిస్తామన్నారు. పార్టీ అదిష్టానం గుర్తించకపోతే తమపోరాటాన్ని మరింత ఉధృతం చేసినందుకు వెనుకాడ బోమన్నారు. కార్యక్రమంలో బూడిద నరసింహా గౌడ్ ,మండల శ్రవణ్ గౌడ్ , జి రమేష్, మురళి, రామ్ రెడ్డి ,నందకిషోర్ ,రాజశేఖర్ ,చంద్రమౌళి ,శ్రావణి, చందన ,లలిత, లక్ష్మీ, నవీన్ లు పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకులకు సమచిత స్థానం కల్పించాలి

**: గరిక సుధాకర్**

**త్వరలో తెలంగాణ ఉద్యమ నాయకుల కార్యచరణ ప్రకటిస్తాం**



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) రామంతపూర్ డివిజన్ ఇందిరానగర్ లోని తెలంగాణ ఉద్యమ నాయకుడు గరిక సుధాకర్ నివాసంలో తెలంగాణ ఉద్యమకారుల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గరిక సుధాకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ఉద్యమకారులకు, కార్యకర్తలకు సముచిత న్యాయం జరగాలని 2001 నుంచి బీఆర్ఎస్ పార్టీ లో కష్టపడిన నాయకులకు నాయ్యం జరగాలని కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ పదవులు ఉప్పల్ నియోజకవర్గం నుండి ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించాలని ఉద్యమకారులకు నియోజకవర్గంలో జరిగే ప్రతి కార్యక్రమంలోఉద్యమకారులకు ఆహ్వానం అందించాలని ఉద్యమకారులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని ఎంతోమంది ఉద్యమకారులు పార్టీని నమ్ముకుని పార్టీలో ఏ పదవులు రాకున్నా పార్టీ జెండాను మోస్తూ పార్టీ మాకు అప్పజెప్పిన బాధ్యతలను ముందుండి నడిపించిన ఘనత ఉప్పల్ నియోజకవర్గ ఉద్యమకారులకు చెందుతుందని రానున్న నాలుగైదు రోజుల్లో ఉద్యమకారులమందరము సమావేశం ఏర్పాటు చేసుకొని మా కార్యాచరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. తెలిపారు.ఈ కార్యక్రమంలో మేలం భాగ్యరేఖ, హైకోర్టు న్యాయవాది కొంగల శ్రీధర్,డాన్ శీను, జెసిబి రాజు, వినీష్ రెడ్డి, అశోక్, ప్రభాకర్, యూసుఫ్, నారాయణ స్వామి, ప్రసాద్ ,డీజే సాయి, మధుకర్ రెడ్డి, వినయ్ రెడ్డి, యాదగిరి, రాజేశ్వరి,శ్రీలత,మమత,హరిత,సాయి తేజ, ధనుష్ , శ్రీధర్, వంశీ,కిషోర్, జైపాల్, ముఖ్య కార్యకర్తలు, ఉద్యమకారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికలో గరణ మోసం

**బీసీ బంధు, దళితబంధు పేరుతో ప్రజలను మభ్యపెట్టడం సరికాదు**

**సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తానంటున్న బీసీ బంధు, దళితబంధు ఉనోడికే ఇస్తున్నారు తప్ప నిరుపేదలకు అందడంలేదని సీపీఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి ఎ. మల్లేశం అన్నారు. ఆదివారం ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చాట్లో తావుడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టినట్లు అర కొర బంధుల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో జిల్లాలో ఇచ్చిన బీసీ బంధులో గరణ మోసం జరిగిందని అన్నారు. నిజమైన నిరుపేదలకు ఇవ్వకుండా ఆర్థికంగా బలంగా ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజలందరినీ సమానంగా చూడాలన్నారు. దళితబంధు గ్రామాలలో ఎంపికలు కూడా అథేమదిరిగా జరిగాయని జిల్లా కలెక్టర్ వెంటనే బీసీ బంధు ఎవరికి ఇచ్చారో, దళితబంధు ఎవరిని ఎంపికచేసారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నర్సమ్మ, బస్వరాజు, కడారి నాగరాజు, సంతోష్, జగన్ ఉన్నారు.

# కాంట్రాక్ట్ లెక్చరర్ల జీవితాల్లో వెలుగులు..!!

**మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కాంట్రాక్ట్ లెక్చరర్ల ను రెగ్యులరైజ్ చేసి వారి జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసినందుకు ఆదివారం మెదక్ పట్టణంలోని మాయ గార్డెన్స్ లో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు.ఈ సభకు ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వాలు కాంట్రాక్ట్ లెక్చరర్లతో వెట్టిచాకిరి చేయించారని ఆరోపించారు.

తెలంగాణ ఉద్యమంలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ పాత్ర మరువలేనిదని , ఉద్యమంలో ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులరైజ్ చేసిందన్నారు.బంగారు తెలంగాణ నిర్మాణంలో లెక్చరర్లు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా అభివృద్ధి లో దూసుకుపోతుందన్నారు. ఇటీవల మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేశామన్నారు. అనంతరం తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం మాట్లాడుతూ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయడంలో మంత్రి హరీష్ రావు పాత్రమరువలేమన్నారు.రెగ్యులరైజ్ కు ముందుగానే పే స్కెల్ ఇప్పించారని కొనియాడారు.

గెజిటెడ్ హెూదా కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ని లెక్చరర్లు గజమాల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్ మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారిసత్యనారాయణ,తెలంగాణ గౌర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షులు అశోక్ తెలంగాణ గెజిటెడ్ లెక్చలేర్లు పాల్గొన్నారు.

# కిష్టంపేట లో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ పంపిణీ



రాయికల్(ప్రశ్న న్యూస్) కిష్టంపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ జాన స్వరూప గోపి ఆధ్వర్యంలో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ పంపిణీ కార్యక్రమం గ్రామంలోని క్రీడాకారుల సమక్షంలో జరిగింది. అలాగే స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో కిష్టంపేట గ్రామపంచాయతీ లో డి ఎల్ పి ఓ శ్రీనివాస్ సీజనల్ వైరస్లు, జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో గ్రామంలో శానిటేషన్ పనులను ఇంకా ముమ్మరం చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ చింతలపల్లి రాజేశ్వర్ రెడ్డి, ఎంపిటిసి జాన సారిక గంగాధర్, వార్డు సభ్యులు భూమా గౌడ్, గంగారాం,వెంకటేష్,నాయకులు జోగినిపెల్లి తిరుపతి గౌడ్, బొంతల అదిరెడ్డి,హరికృష్ణ, రాజు,కోము రెల్లి శరత్,శేఖర్,బాలు, కార్యదర్శి వేణుగోపాల్ ,తోట సాగర్, ఆవుల రాజశేఖర్, జనార్ధన్, సల్ల భూషణం, రాములు, లక్ష్మణ్, రాజ్ కుమార్, క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యావసర, సరుకులు,బట్టలు పంపిణీ



రాయికల్(ప్రశ్న న్యూస్)రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన అత్యంత నిరుపేద కుటుంబం భూక్యా గంగాధర్ ది ఇటీవల ఆయన భార్య లతిత మరణించింది అతను కూడ అనారోగ్య కారణాలతో భాద పాడుతున్నారు వారికిముగ్గురు కుమార్తెలు వారిలో ఒకరికి వివాహం అయినది మిగతా ఇద్దరు చదువుకుంటున్నారు చిన్న కూతురు కు ఇటీవల ఓ ప్రైవేట్ నర్సింగ్ కళాశాల లో ఉచిత సిట్ వచ్చినది కానీ హాస్టల్ ఖర్చులు పెట్టుకునే ఇతర ఫీజులు చెల్లించే ఆర్థిక స్థోమత లేదు రోజు వారి అవసరాలకే ఇబ్బందిగా ఉందని తెలియడంతో , రాయికల్ మండలానికి చెందిన సామాజిక సేవకులు కడకుంట్ల జగదీశ్వర్,కళ్లెం శ్రీనివాస్ బట్టలు,మాణిక్యం గంగాధర్ ఒక నెలకు సరిపాడ నిత్యావసర వస్తువులు,25కేజీ బియ్యం ,నూనె ,పప్పులుసబ్బులు,కూరగాయలు ఇవ్వగా సేవ బృందం సభ్యులు చింతలూరు గ్రామానికి చేరుకుని అందజేశారు. ఈ నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేసి,పేద విద్యార్థిని ఉన్నత విద్యకు సహరించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో చింతకుంట సాయికుమార్,సయ్యద్ రసూల్, జాటోత్ బాపురావు,రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సహాయం చేయడమే పుట్ట మధు లక్ష్యం



మంథని (ప్రశ్న న్యూస్) పేద ప్రజలకు చేయూతనందించడమే జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఆశయమని టిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పార్టీ క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రంగు ప్రసాద్ పోచమ్మ వాడ 15 వేల రూపాయల చెక్కు, వేముల వాణి గంగాపురి 25 వేలు పద్మశాలి వీధి పెండెం రాధ కి 16 వేలు రూపాయల చెక్కును అందజేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని టౌన్ ప్రెసిడెంట్ బత్తుల సత్యనారాయణ తెలిపారు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, శ్రీపతి బాన య్య, టౌన్ యూత్ ప్రెసిడెంట్ కొట్టే రమేష్ , పట్టణ వైస్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ పట్టణంలో ఆధునూతన చేపల మార్కెట్ నిర్మిస్తాం

**- ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



నల్లగొండ : దశాబ్దాల కాలంగా చేపల విక్రయానికి సరియైన మార్కెట్ లేక ఎండనక, వాననక రోడ్లపై విక్రయిస్తున్న మత్స్యకారుల కుటుంబాలకు ప్రత్యేకంగా చేపల మార్కెట్ నిర్మిస్తామని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ గంగపుత్ర ఫిషర్మెన్ కమ్యూనిటీకి చెందిన దాదాపు 100 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మత్స్యకారుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వమే ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడంతో మత్స్యకారులు ఆర్థికంగా బల పడ్డారన్నారు. నల్లగొండ పట్టణంలో చేపలు విక్రయించడానికి ఆధునిక వసతులతో చేపల మార్కెట్ నిర్మిస్తామని హామీనిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ను మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం గౌరవ అధ్యక్షుడు సింగం రామ్మోహన్, అధ్యక్షుడు మునసు ప్రసన్న, వడ్డెపోయిన ఆంజ నేయులు,మంగలిపల్లి శంకర్, గుండు అంజయ్య, సింగం శ్రీనివాస్, అంబటి అనురాధ, సుగుణమ్మ, గంగుల హిమరాణి, అంబటి గంగాభవాని, శబరి, పద్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పార్కులు భవిష్యత్తు మార్గాలు ఎమ్మెల్యే మాధవరం

**నగరం విస్తరిస్తుంది, అభివృద్ధి కాలుష్యం ఒక్కటైయ్యాయి**
**,పచ్చదనం, పార్కులతో చెక్**
**కాంక్రీట్ జంగిల్ లో ఊపిరి పోసేది పార్కులు**
**ప్రతి ఇంట్లో రెండు మొక్కలు నాటండి,రాష్టాన్ని కాపాడండి**
**కాలనీల్లో ఆహ్లాదకరమైన వాతావరణం పార్కులతో సాధ్యం**
**పసిపిల్లలకు, పెద్దవాళ్లకు పచ్చని ఆనంద నిలయాలు పార్కులు**



కూకుట్ పల్లి (ప్రశ్న న్యూస్) ప్రస్తుతం రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్న విషయాలు అందరికి తెలిసిందే.ఎలాంటి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేదు.రాజకీయ గురువు అంతకన్నా లేరు.ప్రజా క్షేత్రంలోతానేంటో రుజువు చేసుకోవాలి.రాజకీయ ప్రస్థానం మొదలైంది.ముప్పై ఏళ్ల క్రితం,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీలో సామాన్య కార్యకర్తగా రాజకీయ అరంగేట్రం చేశారు మాధవరం కృష్ణారావు.అప్పటి నుంచి కేవలం ప్రజలకు నచ్చే పనులు చేయాలి, నిత్యం ప్రజల మధ్యే ఉండాలే ఆలోచననే ప్రస్తుతంకూకుట్ పల్లి నియోజకవర్గంలోరెండు పర్యాయాలు ఎదురు లేని గెలుపుతో శాసనసభ్యులుఅయ్యారు.కృష్ణరావు ఆలోచనా,ఆవేదన కేవలం నియోజకవర్గం ప్రజలకు



సేవలుచేయడమే, సమస్యలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యం. ఈ



నేపథ్యంలోగత కొన్ని రోజులుగా నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తూ మిగిలిన సమస్యలుదూరం చేయడమే కాకుండా,జటిలమైన సమస్యలేమైనా ఉంటే యుద్ధప్రాతిపదికన అధికారులతో సమీక్ష నిర్వహించి అక్కడిక్కడే పరిష్కరించేస్తున్నారు. జంటనగరాల్లో ఇరవై నాలుగు నియోజకవర్గంలో ఒకటైనకూకుట్ పల్లి నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరు చేసుకుని అభివృద్ధి కి పెద్ద పీఠం వేశారు.నిన్న ఆదివారంబాలాజీ నగర్లోని రోడ్ నెంబర్వన్ లో సరోజినీ నాయుడు పార్కుని ప్రారంభించారు.స్థానికకాలనీ వాసులు తండోపతండాలుగా విచ్చేసి నూతనపార్కును సందర్శించారు.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్కు లోపల ఉన్నపిల్లలు ఆడుకునే కేంద్రాలను పిల్లలతో ప్రారంభించారు.అక్కడికి విచ్చేసిన పిల్లలు, పెద్దలు పార్కులో ఏర్పాటు చేసిన పిల్లలకు కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు చూసివారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి, పెద్దలకు మాత్రం పచ్చని బయళ్లు మధ్యసేద తీరడం, వాకింగ్ ట్రాక్లనుచూసి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.సుమారు ఐదు కోట్ల,యాభై లక్షల రూపాయలతో పార్కులను, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వెల్లడించారు.తర్వాత కెపిహెచ్బి డివిజన్లోనిక్రిస్టియన్ గ్రెవియార్డులోని వెయిటింగ్ గదిని, విశ్వంభరవద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మంచి నీళ్ల ట్యాంక్, పక్కనే ఉన్న పార్కును ప్రారంభించారు.ఈ సందర్భంగాకృష్ణారావు మాట్లాడుతూ కూకుట్ పల్లి నియోజకవర్గంలోప్రతి డివిజన్ లో పార్కులనుప్రజలు మెచ్చేలా తీర్చిదిద్దాంఅన్నారు.బిఆరెఎస్ బాస్ ఆలోచనలే ప్రస్తుతం నియోజకవర్గంలో కార్యాచరణదాల్చిందన్నారు.అలాగే వేల కోట్ల రూపాయలతోఅభివృద్ధిచేశామన్నారు.పిల్లలు వారంలో ఒకసారి పార్కుకు వస్తే ఆహ్లాదంతో పాటు ఆరోగ్యం,విజ్ఞానాన్ని అందించేలా హార్ట్ కల్చరల్ డిపార్ట్మెంట్ అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు."7"వ ఫేస్ లోరూపొందించిన సోలార్ ఎనర్జీ పార్క్ పిల్లలకు మరింత విజ్ఞానాన్ని పెంచడమే కాకుండావిద్యుత్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గత పాలకులు చేయలేని పనులుగడిచిన తొమ్మిది ఏళ్లల్లో సిఎం కేసిఆర్ తెలంగాణను అభివృద్ధి చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పగడాల శిరీష్,బాబురావు,మందడి శ్రీనివాస్ రావు,ఈఈ సత్యనారాయణ,డిఈ ఆనంద్,ఏఈ సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికల ప్రారంభోత్సవాలు

## ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల పరిధిలోని దుబ్బాక, చల్లగారిగా, మైలారం, కేసారం, రామడుగు దమనపేట్. గ్రామాలలో రైతు వేదికలను ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లేడ నవీన్ రెడ్డి, సర్పంచులు ఎంపిటిసిలు కలిసి ప్రారంభించారు. చల్లాగరిగా గ్రామాని కి కొటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మైలారం 20 లక్షలు, క్యాసారం 5 లక్షలు, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్ల సారిక, ఎంపీపీ



వైస్ కల్లేడ నవీన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని వారు అన్నారు. మహిళలకు మహిళ సంఘ భవనాలు, కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలను నిర్మించామని వారు తెలిపారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, ఇలాంటి ఎన్నో పథకాలను కెసిఆర్ ప్రవేశపెట్టి రైతుల ముఖాల్లో ఆనందం నింపారని వారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాయని అన్నారు. ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్ కు ప్రజలు అండగా నిలవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో సర్పంచులు వెంకటేష్, సర్పంచ్ రమేష్, రమడ్గు పుష్ప సుబెందర్, చల్లగరిగే సర్పంచ్ సవిత పోషన్న, ఎంపిటీసీలు గంగాధర్, గుగ్లోత్ స్వామి, సొసైటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి,ఉప సర్పంచ్లు ప్రతాప్ గౌడ్, బారాస నాయకులు హనుమంత్ రెడ్డి,కొతి శేఖర్ రెడ్డి, రమేష్, నరసయ్య, రాజన్న, వినాయక రాముడు గ్రామ సంఘం అధ్యక్షురాలు కొత్తకొండ ఉమా, కార్యదర్శి జంగం భూదేవి, క్రిష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ ట్రాక్ లో పొంగులేటి...

**కొత్తగూడెంలో పొంగులేటికి మరో షాక్**
**కాసుల వెంకట్ విషయం మరిపించే క్రమంలో మరో తప్పిదం**
**కనీసం 100 మంది కూడ చేరలేదు భారీ చేరికలంటు బోగస్ ప్రచారం**
**కళ్ళు తెరవకపోతే పొంగులేటి పుట్టి మునగడం ఖాయం**






కొత్తగూడెం అక్టోబర్ 08 (ప్రశ్న న్యూస్) ప్రణాళిక లేని నాయకుల వల్ల పొంగులేటి పరువు పోతుందని ఆయన అనుచరులు తీవ్రంగా బాధపడుతున్నారు. కేవలం కొందరు నాయకుల హడావిడి వల్ల తెలంగాణ టాప్ నేతల్లో ఒకరిగా పేరున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో-కన్వీనర్, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరువు పోయిందనే ప్రచారం కొత్తగూడెంలో జోరుగా ఉపందుకుంది... ఇప్పటికే పొంగులేటి 2 బహిరంగ సభలు ఫెయిల్యూర్ అయినప్పటికీ కూడ పొంగులేటి ఇంకా కొత్తగూడెం ప్రజల నాడి పట్టుకోవడంలో విఫలమాయ్యారా అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి... కొత్తగూడెం మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాసుల వెంకట్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుపై అలక బూనిన విషయంలో అనవసరంగా తొందరపడి ఆయన్ని పార్టీలోకి చేర్చుకోనున్నట్టు ఫ్లెక్సీలు వేయించారు పొంగులేటి అనుచరులు... తీరా ఎమ్మెల్యే కొడుకు వనమా రాఘవేంద్రరావు చక్రం తిప్పి అటు ఎమ్మెల్యే వనమా, ఇటు నియోజకవర్గ ఇంచార్జి ఎంపి వద్దిరాజు లతో మంతనాలు జరిపి కాసుల వెంకట్ ను బుజ్జగించారు... ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది ఎలాగు కాసుల వెంకట్ చేరిక వాయిదా పడటంతో హడావిడిగా చుంచుపల్లి తండాతో పాటుగా 5 వార్డ్ లో కూడ కొంతమందితో చేరికల కార్యక్రమం నిర్వహించి మమ అనిపించారు... రెండు చోట్ల తిప్పి కొడితే 300 మంది జనాభానే లేరు కానీ వీళ్లకు అనుకూలంగా ఉన్న మీడియాలో 500 మంది భారీ చేరికలు అంటూ సోషల్ మీడియాలో హోరెత్తించారు. మొత్తంగా 100 మందికి కండువాలు కప్పకుండా 500 మంది చేరికలు అంటూ ప్రచారం చేసి కాసుల వెంకట్ ఎపిసోడ్ వల్ల పోయిన పరువు కాపాడుకునే క్రమంలో చేసిన ప్రయత్నం కూడ బెడిసికొట్టిందని, ఆల్రెడీ పొంగులేటి వెంట తిరుగుతున్న వారికే పార్టీ కండువాలు కప్పారనే విమర్శలు ఉన్నాయి... ఇకనైనా పొంగులేటి ప్రణాళిక చేసుకోకుండా ఖమ్మంలో ఉంటూ కొత్తగూడెం నాయకుల సలహాలు వింటూ ఉంటే కొత్తగూడెం సీటు కోల్పోవడం ఖాయమంటూ సోషల్ మీడియాలో ఛలోక్తులు వినిపిస్తున్నాయి...

# హమాస్ దాడిని 9/11తో పోల్చిన ఇజ్రాయెల్ రాయబారి



న్యూయార్క్ : ఇజ్రాయెల్పై పాలస్తీనా ఉగ్ర సంస్థ హమాస్ దాడిని ఐక్యరాజ్యసమితి ఇజ్రాయెల్ రాయబారి ఖండిస్తూ ఈ దాడిని అమెరికాలో జరిగిన 9/11 ఉగ్రదాడిగా అభివర్ణించారు. ఇక్కడ అమెరికాలో మరణించిన 50,000 మంది తరహాలో తామిప్పటికే 1500 మంది ప్రాణాలను కోల్పోయామని ఇజ్రాయెల్ అత్యున్నత దౌత్యవేత్త గిలాద్ ఎర్డాన్ పేర్కొన్నారు. ఉగ్రసంస్థ అమాయక పౌరులను చంపడాన్ని తీవ్రంగా ఖండించిన ఎర్డాన్ ఉగ్రవాదులను జంతువులతో సమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులు, మహిళలు, పౌరులను వారి ఇండ్ల నుంచి బయటకు తీసుకువచ్చి బందీలుగా చేశారని, బహిరంగంగా కాల్చివేస్తూ ఊచకోతకు పాల్పడ్డారని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలకు హమాస్ పూర్తి బాధ్యత వహించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. తమ పౌరులను, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు ఇజ్రాయెల్ దీటుగా ప్రతిస్పందిస్తుందని భద్రతా మండలికి రాసిన లేఖలో ఎర్డాన్ తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్, పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ల మధ్య పలు ప్రాంతాల్లో భీకర దాడులు కొనసాగుతున్నాయి.

## వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లో భారీ అగ్నిప్రమాదం

తిరువనంతపురం : కేరళలోని కోజికోడ్లో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం జరిగింది. కోజికోడ్ మున్సిపల్ కార్పొరేషన్కు చెందిన ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లో ప్రమాదం వాటిల్లిందని అధికారులు పేర్కొన్నారు. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక, సహాయ, పునరావాస సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. మంటలు ప్రస్తుతం అదుపులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వెలుగుచూడాల్సి ఉంది. ఇక ఈరోజు ఉదయం కర్నాటకలోని మాండ్యలో నూతనంగా ప్రారంభించిన మెగా డైరీ యూనిట్లో అగ్నిప్రమాదం జరిగింది. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ వలన ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం కారణంగా మంటలు ఎగిసిపడటంతో ఘటనా ప్రాంతానికి చేరుకున్నఅగ్నిమాపక యంత్రాలు మంటలను అదుపు చేశాయని అధికారులు వెల్లడించారు.

# తెలంగాణలో ఇద్దరు ఐపీఎల్ బదిలీ..

తెలంగాణలో ఇద్దరు ఐపీఎస్లు బదిలీ అయ్యారు. పోలీస్ అకాడమీ అడిషనల్ డైరెక్టర్ ఏఆర్ శ్రీనివాస్ నియామకమయ్యారు. అలాగే రాచకొండ జాయింట్ కమిషనర్ అడ్మిన్గా అంబారి కిశోర్ ఝూను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

# నల్లగొండ జిల్లాలో దారుణం..గంజాయి మత్తులో స్నేహితుని గొంతు కోసి పరారైన యువకుడు



నల్లగొండ : జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. గంజాయి మత్తులో తోటి స్నేహితుని గొంతు కోసి పారిపోయాడు. ఈ విషాదకర సంఘటన నాగార్జునసాగర్ హిల్ కాలనీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గంజాయి మత్తులో నితిన్ అనే యువకుడు స్నేహితుడు విష్ణు గొంతి కోసి పారిపోయాడు. గాయపడిన విష్ణును సహచరులు దవాఖానకు తరలించారు. గొంతు కోసిన నిందితుడు నితిన్ ఏఎస్ఐ భిక్షమయ్య కొడుకుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసున మోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సూర్యుడి వైపు దూసుకెళ్తున్న ఆదిత్య ఎల్-1..! మిషన్పై కీలక అప్డేట్ అందించిన ఇస్రో..!

ఆదిత్య ఎల్-1 మిషన్ భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఆదివారం కీలక అప్డేట్ను అందించింది. అంతరిక్ష నౌక సక్రమంగానే పని చేస్తుందని, సూర్యుడి వైపు దూసుకుపోతుందని పేర్కొంది. అయితే, సరైన మార్గంలో ఆదిత్య-ఎల్1ని ఉంచేందుకు కీలకమైన ఆపరేషన్ నిర్వహించినట్లు పేర్కొంది. స్పేస్ క్రాఫ్ట్లోని ఇంజిన్లను 16 సెకన్ల పాటు మండించి ట్రాజెక్టరీ కరెక్షన్ మ్యాన్యూవర్ ను నిర్వహించినట్లు పేర్కొంది.

ఈ నెల 6న దిద్దుబాటు కార్యక్రమం జరిగిందని, ఈ ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసినట్లు పేర్కొంది. ఇలాంటి కరెక్షన్ను ఇస్రో చేపట్టడం ఇదే తొలిసారి సెప్టెంబర్ 19న చివరిసారిగా ట్రాన్స్-లాగ్రాంజియన్ పాయింట్ 1 ఇన్సర్షన్ మాన్యువర్ను పూర్తి చేసిన తర్వాత దాని ట్రాక్ను సరిచేయడానికి ఇది అవసరమని ఇస్రో పేర్కొంది. ట్రాన్స్-లాగ్రాంజియన్ పాయింట్ చుట్టూ హాలో ఆర్బిట్ చొప్పించాల్సి వచ్చినట్లు ఇస్రో చెప్పింది.

ట్రాజెక్టరీ కరెక్షన్ చేయడంతో ఆదిత్య-ఎల్1 అంతరిక్ష వాహక నౌక.. ఉద్దేశించిన మార్గంలో సాగుతోందనే విషయం నిర్ధారణకు వస్తుందని పేర్కొన్నారు. ఇంకొన్ని రోజుల్లో మాగ్నెటో మీటర్ మళ్లీ ఆన్ చేయనున్నట్లు వివరించింది. ఇదిలా ఉండగా.. ఆదిత్య-ఎల్1 మిషన్ను సెప్టెంబర్ 2న ఇస్రో చేపట్టిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్ సీ-57 లాంచ్ వెహికిల్ నుంచి ఆదిత్య ఎల్-1ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఏపీలోని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగం నిర్వహించింది. ఆ తర్వాత కక్ష్యను మార్చుకుంటూ సూర్యుడి వైపు బయలుదేరింది.

దాదాపు 120 రోజుల పాటు ప్రయాణించి లాగ్రేంజియన్ పాయింట్కు చేరుకోనున్నది. ఇది భూమికి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడ నుంచి సూర్యుడిపై అధ్యయనం చేయనున్నది. సౌర గాలులు, సౌర తుఫాన్లతో పాటు నక్షత్రాల అధ్యయనంలోనూ సహాయం అందించనున్నది. నక్షత్రాలు, గెలాక్సీ, ఖగోళ శాస్త్రానికి సంబంధించి అనేక రహస్యాలను అర్థం చేసుకోవడం సహాయపడనున్నది.

# డిగ్రీ, పీజీ అర్హతతో.. పారామెడికల్ స్టాఫ్ పోస్టులు



ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నాలజిస్ట్, జూనియర్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజిస్ట్, ఫార్మసిస్ట్, ఫిజియోథెరపిస్ట్, ఆపరేషన్ థియేటర్ అటెండెంట్, తదితర పారామెడికల్ స్టాఫ్ పోస్టుల భర్తీకి న్యూఢిల్లీలోని వర్ధమాన్ మహావీర్ మెడికల్ కాలేజీ, సఫ్దర్జంగ్ హాస్పిటల్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ కళావతి సరన్ చిల్డ్రన్స్ హాస్పిటల్, రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్లు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశాయి. ఈ నోటిఫికేషన్ ద్వారా 909 భర్తీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో మెట్రిక్యులేషన్, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. కంప్యూటర్ ఆధారిత పరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభంకాగా అక్టోబర్ 25 వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

ప్రజాప్రశ్న
హైదరాబాద్,సోమవారం 09,అక్టోబర్, 2023

# హిరోషిమా, నాగాసాకి అణుబాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

1945 సంవత్సరం వస్తూ వస్తూనే జపాన్‌లో సామాన్యుల జీవితాలను నరకప్రాయం చేసింది. షాపుల్లో గుడ్లు, పాలు, టీ, కాఫీలు పూర్తిగా మాయమయ్యాయి. పాఠశాలల మైదానాల్లో, ఇంటి ఆవరణల్లో కూరగాయలు పెంచుకుని వాటినే తినేవారు. పెట్రోల్ సామాన్యులకు అందనంత ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రోడ్లపై ఎక్కడా సొంత కార్లు పరుగులు తీస్తూ కనిపించేవి కావు. హిరోషిమా రహదారుల్లో ఎక్కడచూసినా సైకిళ్లలో, కాలినడకన వెళ్లే జనం, సైనికుల వాహనాలే కనిపించేవి. 1945 ఆగస్ట్ 6.. ఉదయం 7 గంటలకు దక్షిణం వైపు నుంచి వస్తున్న అమెరికా విమానాలను రాడార్లు పసిగట్టాయి. చెవులు చిల్లులు పడేలా హెచ్చరిక సైరన్ మోగింది. జపాన్ అంతటా రేడియో కార్యక్రమాలను నిలిపివేశారు. జపాన్‌లో అప్పటికే పెట్రోల్ నిల్వలు నిండుకున్నాయి. దాంతో ఆ విమానాలను అడ్డుకోడానికి జపాన్ తమ విమానాలను పంపించలేకపోయింది. 8 గంటలకు హెచ్చరిక సైరన్ ఆగింది. రేడియో కార్యక్రమాలు మళ్లీ మొదలయ్యాయి. 8 గంటల 9 నిమిషాలకు అమెరికా వైమానిక దళం కల్నల్ పాల్ టిబెట్స్ తన బీ-29 విమానం 'ఎనోలా గే' ఇంటర్ కమ్‌లో ఒక ప్రకటన చేశారు. 'మీ గాగుల్స్ తీసుకోండి, వాటిని మీ నుదుటిపై పెట్టుకోండి' అన్నాడు.

## కౌంట్ డౌన్ మొదలవగానే




'కౌంట్ డౌన్ మొదలవగానే, వాటిని మీ కళ్లకు పెట్టుకోండి. మీకు కింద భారీ వెలుగు కనిపించకుండా పోయేవరకూ వాటిని అలాగే ఉంచుకోండి'. విమానం పొట్టలో 3.5 మీటర్ల పొడవు, 4 టన్నుల బరువుతో బ్లూ-వైట్ రంగులతో ఉన్న 'లిటిల్ బాయ్' బాంబు ఉంది. దానిని టాప్ సీక్రెట్ మన్‌హాటన్ ప్రాజెక్ట్ కింద లాస్ అలామోస్, న్యూ మెక్సికోలో ఉన్న ప్రయోగశాలల్లో తయారు చేశారు. దాని తయారీని చాలా రహస్యంగా ఉంచారు. ఎంత రహస్యంగా అంటే, అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ మరణించాక, ఉపాధ్యక్షుడు హారీ ట్రూమెన్ కొత్త అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వరకూ ఆయనకు కూడా దాని గురించి తెలీదు. 'ఎనోలా గే' కుడి రెక్క నుంచి పది మీటర్ల దూరంలో ఒక కిలోమీటర్ వెనుక 'గెట్ ఆర్టిస్ట్' అనే ఇంకో బీ-29 విమానం ఎగురుతోంది. అక్కడ మూడో బాంబర్ కూడా వెళ్తోంది. దానిని జార్జ్ మార్క్‌వర్డ్ నడుపుతున్నారు. ఆయనకు ఫొటోలు తీసే బాధ్యత మాత్రమే అప్పగించారు. సరిగ్గా 8 గంటల 13 నిమిషాలకు 'ఎనోలా గే, బాంబార్డియర్ మేజర్ టామ్స్ ఫ్రేబీకి హెడ్ ఫోన్లో 'ఇటీజ్ ఆల్ యువర్స్' అని కల్నల్ పాల్ టిబెట్స్ సందేశం వినిపించింది.. తర్వాత ఆయన ఇంటర్‌కామ్‌లో 'మీ గాగుల్స్ పెట్టుకోండి' అన్నాడు. ఫ్రేబీకి తన గాగుల్స్ నుంచి టార్గెట్ ఏఓఐ బ్రిడ్జ్ కనిపించగానే, 'ఐ హావ్ గాటిట్' అని అరిచాడు.

## హీరోషిమాపై పడిన లిటిల్ బాయ్




సరిగ్గా 8 గంటల 15 నిమిషాలకు 'ఎనోలా గే' నుంచి బయటకు వచ్చిన లిటిల్ బాయ్ హిరోషిమా మీద పడడం మొదలైంది.. 'ఎనోలా గే' నుంచి లిటిల్ బాయ్ కిందకు రావడానికి 43 సెకన్లు పట్టింది. గాలులు వేగంగా వీస్తుండడంతో అది తన లక్ష్యం ఏఓఐ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలో ఉన్న షీమా సర్జికల్ క్లినిక్ పైన పడింది. అది పేలినపుడు ఆ శక్తి 12,500 టన్నుల టీఎంటీతో సమానంగా ఉంది. ఆ ఉష్ణోగ్రత హఠాత్తుగా 10 లక్షల సెంటీగ్రేడ్‌కు చేరింది. 'ద గ్రేట్ ఆర్టిస్ట్'లో ఉన్న పైలెట్ మేజర్ చార్లెస్ స్వీనీ పైనుంచి చూసినపుడు విశాలంగా ఉన్న ఒక అగ్నిగోళం ఏర్పడడం కనిపించింది. ఒకే ఒక్క క్షణంలో నగరంలోని కాంక్రీట్ భవనాలు తప్ప భూమిపై వస్తువులన్నీ మాయమైపోయాయి. విస్ఫోటనం తీవ్రతతో గ్రౌండ్ జీరో నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్ని భవనాల కిటికీ అద్దాలూ ముక్కలైపోయాయి.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది.?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## బాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?



జపాన్ నౌకా దళం డ్రాఫ్ట్‌మెన్ సుతోమూ యామాగూచీ దృష్టి పైన ఎగిరే విమానంపై పడింది. విమానం నుంచి ఒక చిన్న నల్లటి వస్తువు కింద పడుతుండడం కనిపించింది. తర్వాత క్షణంలోనే అతడికి కళ్ల ముందు చూపు పోయేంత వెలుగు వచ్చింది. అతడి అవయవాలన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో చేతులతో కళ్లు మూసుకున్న అతడు నేలపై బోర్లా పడిపోయాడు. కింద భూమి కంపించడంతో యామాగూచీ సుమారు అర మీటరు ఎత్తుకు ఎగిరిపడ్డాడు. తను తిరిగి కళ్లు తెరిచినప్పుడు చుట్టూ అంధకారం అలుముకుని ఉంది. హఠాత్తుగా అతడికి తన ఎడమ వైపున, ఎడమ చేతి దగ్గర భరించలేనంత వేడిగా అనిపించింది. వాంతి చేసుకోవాలనిపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి. స్పృహ తప్పుతోంది. అప్పుడే అతడికి కొంత దూరంలో ఒక చెట్టు కనిపించింది. దాని ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి ఉన్నాయి. ఆ చెట్టు వరకూ వెళ్లడానికి అతడు తన బలమంతా ఉపయోగించాడు. ఎలాగోలా అక్కడికి చేరుకుని దాని మొదలు దగ్గర కూచున్నాడు. అప్పటికే అతడి గొంతు పూర్తిగా ఎండిపోయింది. దాహంతో తపించి పోతున్నాడు.

## బతికి బయటపడినా





హిరోషిమా తూర్పు ప్రాంతంలో ఒక రైలు నగరం వైపు వస్తోంది. సైనికులు హఠాత్తుగా వెళ్తున్న ఆ రైలును ఆపేశారు. లోపల ఉన్న వాళ్లందర్నీ కిందకు దించేసి వెళ్లిపొమ్మన్నారు. డబ్బాలను ఇంజన్ నుంచి వేరు చేసి, అక్కడే ఆపేశారు. కానీ ఇంజన్ మాత్రం ముందుకెళ్లిపోయింది. కానీ అది ఎంతో దూరం వెళ్లలేకపోయింది. ఎందుకంటే కాలినడకన వెళ్లే వారితో ఆ రైల్వే లైన్ అంతా నిండిపోయి ఉంది.వారిలో కొంతమంది ముఖం నుంచి చర్మం ఊడిపోయింది. కొంతమంది చేతులు విరిగిపోయి శరీరానికి వేలాడుతున్నాయి. కొంతమంది చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. వాళ్లందరి నోటి నుంచి ఒకే మాట వస్తోంది. 'నీళ్లు.. నీళ్లు కావాలి.'

## నేను చనిపోతానా.?




అణుబాంబు విస్ఫోటనంతో ఏర్పడిన మేఘాల వల్ల సుమారు 11 గంటలకు హీరోషిమాలో భారీ వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం నల్లగా పడుతోంది. దానిలో దుమ్ము, ధూళి, విస్ఫోటనంతో ఉత్పన్నమైన రేడియో ధార్మిక లక్షణాలు ఉన్నాయి. నిజానికి, ఆ వర్షం చిక్కగా ఉన్న నల్లటి రంగులా ఉంది. గ్రీజులా ఉన్న ఆ వర్షంతో గోడలపై, బట్టలపై మరకలు పడ్డాయి. అక్కడ ఆకులు లేని చెట్టు కింద కూచున్న యామాగూచీ మాత్రం రేడియో యాక్టివ్ వర్షంలో తడవకుండా ఉండగలిగాడు. కాస్త దూరంలోనే ఒక గుంత కనిపించిండంతో అక్కడికి పాక్కుంటూ వెళ్లాడు. అక్కడ ఒక మహిళ ఉంది. ఆమె బట్టలన్నీ కాలిపోయాయి. చర్మం కూడా కమిలి ఎర్రగా అయిపోయింది. ఆమె లేవాలని ప్రయత్నించింది. కానీ పడిపోయింది. లేవలేని స్థితిలో 'సాయం చేయండి, సాయం చేయండి' అంటోంది. యామాగూచీని చూడగానే గొంతు తెచ్చుకున్న ఆమె 'నేను చనిపోబోతున్నానా' అని అడిగింది. అప్పుడే అక్కడకు ఇద్దరు విద్యార్థులు వచ్చారు. వాళ్లకేం కాలేదు. వాళ్లు యామాగూచీతో 'మీరు బాగా కాలిపోయినట్టు కనిపిస్తున్నారు' అన్నారు. యామాగూచీ తన ముఖాన్ని మెల్లగా తడుముకున్నాడు. చర్మం ఊడి చేతికి వస్తున్నట్టు అనిపిస్తోంది. నల్లగా అయిపోయిన తన చేతులు అంతకంతకూ వాచిపోతున్నాయి. ఆ విద్యార్థులు యామాగూచీని తీసుకుని క్లినిక్ చేరారు. అక్కడ కాలిపోయిన శవాలు ఉన్నాయి. కొంతమంది చేతులు కాస్త కదులుతున్నాయి. కానీ ఎక్కువ మంది శరీరాలు ఎలాంటి చలనం లేకుండా ఉన్నాయి. అక్కడ ఒక కంపౌండర్ యామాగూచీ ముఖంపై తెల్లటి క్రీమ్ రాశాడు. చేతికి కట్టు కట్టాడు. అక్కడ రెండు బిస్కెట్లు, కొన్ని నీళ్లు ఇచ్చారు. బిస్కెట్ కొరకగానే అతడు వాంతి చేసుకున్నాడు.

## హిరోషిమా విధ్వంసం చూసిన మొదటి విలేఖరి



స్థానిక విలేకరి 37 ఏళ్ల సాతోషీ నాకామురా ఆరోజు హీరోషిమాకు కాస్త దూరంలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లడం వల్ల ప్రమాదం తప్పించుకున్నారు. హీరోషిమాపై అణుబాంబు పడినప్పుడు, ఆ ప్రభావంతో ఆయన నేలమీద పడ్డారు. తన ముఖానికి పగిలిన అద్దాలు గుచ్చుకున్నాయి. తర్వాత నాకామురా తన సైకిల్ తీసుకుని హీరోషిమా వైపు బయల్దేరారు. నాకామురా హీరోషిమా విధ్వంసాన్ని చూసిన తొలి విలేకరి అయ్యారు. ఆయన డోమీ వార్తా ఏజెన్సీకి ఒకాయామా ఆఫీసు నుంచి మొదటి వార్త డిక్టేట్ చేశారు. '8 గంటల 16 నిమిషాలకు శత్రువులు రెండు విమానాల్లో హీరోషిమాపై ఒక ప్రత్యేక బాంబు వేశారు. హీరోషిమా మొత్తం నాశనం అయిపోయింది. సుమారు లక్షా 70 వేల మంది చనిపోయారు' అని చెప్పారు. ఈ వార్త విన్న డోమీ బ్యూరో చీఫ్, నాకామురాతో అది నిజం కాదేమో అన్నారు. ఒక్క బాంబు వల్ల హీరోషిమాలో అంత మంది చనిపోతారా? నీ రిపోర్టులో మృతుల సంఖ్య మార్చాలని చెప్పారు. ఎందుకంటే సైన్యం దాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేదు. దాంతో కోపం వచ్చిన నాకమూరా టెలిఫోన్లోనే 'సైనికులు మూరు?లు' అని గట్టిగా అరిచాడు.

## మూడు రోజుల తర్వాత నాగసాకి మీద పడిన 'ఫ్యాట్ మ్యాన్'



1945 ఆగస్టు 9 మధ్యాహ్నం. జపాన్‌లోని మరో నగరం నాగసాకిలో బీ-29 బాంబర్లు రెండో ఆటం బాంబు జారవిడిచాయి. అది కిందకు చేరడానికి 43 సెకన్లు పట్టింది. బాంబు విస్ఫోటనంతో కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ ధ్వంసమైపోయింది. ఉష్ణ కిరణాలు మనుషుల శరీరంలోని ప్రతి నీటిబొట్టునూ ఆవిరి చేశాయి. క్షణంలోనే చాలా మంది చనిపోయారు, జంతువులు మాడిపోయాయి. పేలుడు తీవ్రతకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల అద్దాలు కూడా ముక్కలైపోయాయి. విస్ఫోటనంతో ఎగసిన వెలుగు కొన్ని సెకన్లే ఉన్నా, దానివల్ల ఏర్పడిన వేడి చర్మంపై థర్డ్ డిగ్రీ బర్న్స్ వచ్చేలా కాల్చేసింది. బాంబు పడిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో షిరోయామా ప్రైమరీ స్కూల్లో కాంక్రీట్ స్తంభాలు తప్ప వేరే ఏం మిగల్లేదు. అక్కడే నిలబడ్డ చియోకో ఇగాషిరా భయంకరమైన పేలుడు శబ్దాన్ని విన్నాడు. అప్పుడు తన వీపు నుంచి కొంత భాగం ఎగిరిపోయినట్టు అతడికి అనిపించింది. ఇగాషిరా వెంటనే కూతురికి తన శరీరాన్ని అడ్డుపెట్టి కవర్ చేశాడు. ఆ సమయంలో ఆమె తలపై వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి. కనుబొమల్లో ఒక్క వెంట్రుక కూడా మిగల్లేదు. ఇగాషిరా సాయం కోసం అరవాలని ప్రయత్నించాడు. కానీ తన నోటి నుంచి మాట రాలేదు.

## క్షణంలో నాగాసాకి నేలమట్టం



బాంబు పడిన కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ వేడికి ఆవిరైపోయింది. అన్నీ కాలి బూడిదైపోయాయి. మైక్రో సెకను లోపలే నాగాసాకీ జైలులోని మూడు భవనాలు నేలమట్టం అయ్యాయి. జైల్లో ఉన్న ఒక్కరు కూడా బతకలేదు. రూట్ నంబర్ 206లో కరెంటుతో నడిచే ట్రామ్ నామరూపాలు లేకుండా పోయింది. నాగసాకీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో డాక్టర్ తకాషీ నగాయీ తన తరగతిలో ప్రాక్టీస్ చేయించడం కోసం కొన్ని ఎక్స్ రే ఫిల్ములు వెతుకుతున్నారు. అప్పుడే అతడికి చూపు పోగొట్టేంత వెలుగు కనిపించింది. ఆ పేలుడు తీవ్రతతో కిటికీ అద్దాలు పగిలి గది లోపలికొచ్చి పడ్డాయి. ఆ కిటికీల నుంచి గాలి వేగంగా లోపలికొచ్చింది. డాక్టర్ తకాషీ గాల్లో ఎగిరి పడ్డారు. ఆయన ముఖంపై కుడివైపు కోసుకుపోయింది. ముఖమంతా వేడిగా ఉన్న రక్తం కారుతోంది. అంతగా గాయపడ్డా తనకు ఎలాంటి నొప్పి లేకపోవడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది.

## ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకూ



ఆస్పత్రి బయట ఏ వస్తువూ గుర్తించేలా లేదు. అక్కడే ఉన్న సునియో తోమీతా కింద పడిన తన స్నేహితుడు కామోతోను తన భుజాలపై ఎత్తుకోడానికి ప్రయత్నించాడు. కానీ అతడి చేతులకు స్నేహితుడి మాంసం మాత్రమే వచ్చింది. కామోతో మళ్లీ కింద పడిపోయాడు. చనిపోతున్న వారికి, చనిపోయిన వారికి నోటి నుంచి రక్తం వచ్చింది. తోమీతా వాళ్ల మధ్యకు వెళ్లి నీళ్లు అందించాడు. వారికి ఏం కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. కానీ కాసేపటికి అతడు, ప్రొఫెసర్ సికీ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. ఆయన చుట్టూ సుమారు 20 శవాలు పడున్నాయి. ఎక్కడ చూసినా మంటలు చెలరేగుతున్నాయి. విస్ఫోటనం జరిగిన స్థలం నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఒక టార్పెడో ఫ్యాక్టరీలో మిత్సుయీ తకీనో కూడా స్పృహతప్పి నేలపై పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చినపుడు చుట్టూ జనాల అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆమె పైనంతా శిథిలాలు పడున్నాయి. ఆమె కష్టంగా తన కుడి చేతిని తప్పించగలిగింది, కానీ కింద నేలపై ఆమెకు తడిగా ఏదో తగిలింది. తడిమి చూసినపుడు, నేలపై తన రక్తమే ఉందని, తను రక్తపు మడుగులో ఉన్నానని ఆమెకు తెలిసింది.

**( క్రేక్ కోలీ పుస్తకం 'నాగాసాకీ', జేమ్స్ డెల్‌గా ర్డో పుస్తకం 'న్యూక్లియర్ డాన్', చికాసావు మోరాసామీ పుస్తకం 'ద వైట్ స్కై ఇన్ హిరోషిమా' ఆధారంగా )**

# ఈజిప్టులో కాల్పులు..
## ఇద్దరు ఇజ్రాయిల్ పర్యాటకులు మృతి



కైరో: ఇజ్రాయెల్, పాలస్తీనా వివాదం తాజాగా ఈజిప్టునకు వ్యాపించింది. అక్కడ జరిగిన కాల్పుల్లో ఇద్దరు ఇజ్రాయిల్ పర్యాటకులు మరణించారు. (%×ంతీఖువశ్రీఱ్ శీబతీఱర్ం ంష్త్రశీ ఎఘుఎ%) ఈజిప్ట్ జాతీయుడు కూడా ఈ కాల్పుల్లో చనిపోగా మరో ఇజ్రాయిల్ పర్యాటకుడికి బుల్లెట్ గాయాలయ్యాయి. ఈజిప్టులోని అలెగ్జాండ్రియా నగరంలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం అలెగ్జాండ్రియాలోని పాంపీస్ పిల్లర్ సైట్ వద్ద ఇజ్రాయిల్ పర్యాటకులపై ఈజిప్ట్ పోలీస్ అధికారి కాల్పులు జరిపాడు. ఈ సంఘటనలో ఇద్దరు ఇజ్రాయిల్ పర్యాటకులు, ఈజిప్ట్ వ్యక్తి మరణించారు. మరో ఇజ్రాయిల్ వ్యక్తికి గాయాలయ్యాయి. కాగా, ఈజిప్ట్ భద్రతా బలగాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. ఇజ్రాయిల్ పర్యాటకులపై కాల్పులు జరిపిన ఈజిప్ట్ పోలీస్‌ను అదుపులోకి తీసుకున్నాయి. మరణించిన, గాయపడిన ఇజ్రాయిల్ పర్యాటకులను మూడు అంబులెన్స్‌లలో హాస్పిటల్‌కు తరలించారు. ఈ వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మరోవైపు పాలస్తీనాలోని గాజాలో ఆదిపత్యం చెలాయిస్తున్న హమాస్ శనివారం అనూహ్యంగా ఇజ్రాయిల్‌పై 5,000 క్షిపణులతో దాడి చేసింది. ఈ నేపథ్యంలో ఇరువైపు దాడుల్లో సుమారు వెయ్యి మంది మరణించగా వందల సంఖ్యలో గాయపడ్డారు.

## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న భక్తులు



చేర్యాల, ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది. అదివారం కొమురవెల్లి క్షేత్రానికి 8వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో అలూరి బాలాజీశర్మ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

### పట్నం వేస్తున్న భక్తులు

కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్థంబం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

## భారత వైమానిక దళం ఫ్లాగ్ మారింది..!



సుధీర్ఘకాలం తర్వాత భారత వైమానిక దళం ఫ్లాగ్‌ను మార్చింది. ప్రయాగ్‌రాజ్‌లోని బ్రమౌలలీ సెంటర్ ఎయిర్ కమాండ్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎయిర్‌ఫోర్స్ డే సందర్భంగా ఆవిష్కరించింది. వైమానిక దళాన్ని 8 అక్టోబర్ 1932లో స్థాపించారు. అయితే, 72 సంవత్సరాల తర్వాత వైమానిక దళం ఫ్లాగ్‌ను మార్చడం విశేషం, అయితే, ఎయిర్‌ఫోర్స్ ఇంతకు ముందు రాయల్ ఫోర్స్ పేరుతో పిలిచారు. ఆ తర్వాత రాయల్ ఇండియర్ ఎయిర్ ఫోర్స్‌గా నామకరణం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950లో రాయల్ అనే పదాన్ని తొలగించి ఇండియర్ ఎయిర్‌ఫోర్స్ పేరును పెట్టారు. అదే సందర్భంలో ఫ్లాగ్‌ను సైతం మార్చారు. తాజాగా మరోసారి ఎయిర్‌ఫోర్స్ ఫ్లాగ్‌ను మార్చడం విశేషం. ప్రయాగ్‌రాజ్‌లో వైమానిక దళం 91వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి కొత్త జెండాను ఆవిష్కరించారు. సెంట్రల్ ఎయిర్ కమాండ్ హెడ్ క్వార్టర్స్ బమ్రౌలీలో ఏర్పాటు చేసిన ఎయిర్ ఫోర్స్ పరేడ్ తర్వాత ఎయిర్ ఫోర్స్ కొత్త జెండాను ఆవిష్కరించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సమక్షంలో ఎయిర్ ఫోర్స్ ఫ్లాగ్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జెండాను వైమానిక దళం విలువలు, సేవలను ప్రతిబింబించేలా రూపొందించారు. ఫ్లాగ్‌ను ఆవిష్కరించిన తర్వాత పాత ఫ్లాగ్‌ను ఎయిర్ ఫోర్స్ చీఫ్‌కు అందజేశారు. ఆ ఫ్లాగ్‌ను ఎయిర్‌ఫోర్స్ మ్యూజియంలో ప్రదర్శించనున్నారు. ఆ తర్వాత కొత్త ఫ్లాగ్‌ను వైమానిక దళానికి చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ %వీఱ-17ఎ%5 వినువీధుల్లో ఎగురవేసింది. ఫ్లాగ్ పూర్తిగా నీలం కలర్‌లో ఉంటుంది. మధ్యలో జాతీయ చిహ్నంలోని మూడురంగులు వృత్తాకారంలో ఉంటాయి. ఒక జాతీయ జెండాను సైతం ఏర్పాటు చేశారు. ఎయిర్‌ఫోర్స్‌లోగోను సైతం ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మొద్దు

**- మంత్రి మహేందర్‌రెడ్డి**



రంగారెడ్డి : ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఓట్ల కోసం మీ ఇండ్ల ముందుకు అందరూ వస్తారు. కాంగ్రెస్, బీజేపోళ్ల మాటలు నమ్మి మోసపోతే మళ్లీ గోసపడుతామని..ఎన్నికల ముందు ఎవరు కూడా ఆగమాగం కావద్దని సమాచార శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని సురంగల్, కేతిరెడ్డిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వివిధ అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి ఆకాశమే హద్దుగా నిలువడంతో దేశం తెలంగాణ వైపు చూస్తుందని పేర్కొన్నారు. ధనవంతుల పిల్లలకు అందినట్లుగా పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బడిముబ్బడగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని చెప్పారు. అరవై ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తామని..కాంగ్రెస్‌ను గెలుపించాలని వస్తున్నారని, కాంగ్రెస్ వాళ్ల మాటలు నమ్మొద్దని అన్నారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్, బీజేపోళ్లు గ్రామాల్లో తిరుగుతూ తమ ఉనికి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఎవరు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌ను ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని, ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను, ఎంపీగా రంజిత్‌రెడ్డిని మరో సారి దీవించి ఆశీర్వదించి గెలుపిస్తే మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమలలో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎంపీపీ నక్షత్రం, జడ్పీటీసీ కాలలె శ్రీకాంత్, సురంగల్ సర్పంచ్ గడ్డం లావణ్య, ఎంపీటీసీ పట్లోళ్ల పద్మమ్మ, ఉపసర్పంచ్ యాదమ్మ, కేతిరెడ్డిపల్లి సర్పంచ్ దారెడ్డి శోభ, ఎంపీటీసీ ఆర్ అర్చన, ఉపసర్పంచ్ సిద్దయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ రావూఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్‌పై యుద్ధంలో హమాస్‌తో చేరిన హిజ్బుల్లా ..
## మూడు మిలిటరీ పోస్టులపై బాంబు దాడులు



టెల్ అవీవ్: ఇజ్రాయిల్‌పై యుద్ధానికి దిగిన హమాస్‌తో లెబనాన్‌కు చెందిన హిజ్బుల్లా చేరింది. ఇజ్రాయిల్‌కు చెందిన మూడు మిలిటరీ అవుట్‌పోస్ట్‌లపై బాంబులు వేసింది. ఇజ్రాయిల్ రాడార్ స్టేషన్‌ను నాశనం చేసింది. లెబనాన్‌కు చెందిన తీవ్రవాద సంస్థ హిజ్బుల్లా ఆదివారం ఉదయం దక్షిణ లెబనాన్‌లోని ఆక్రమిత షెబా ఫార్మ్స్‌లో మూడు సైనిక ఔట్‌పోస్టులపై మోర్టార్ షెల్స్‌లతో దాడి చేసింది. రాడార్ స్టేషన్‌ను నేరుగా దెబ్బతీసేందుకు ఈ దాడులు చేసినట్లు తెలుస్తున్నది. సిగ్నల్ టవర్లు ఉన్న ప్రాంతంలో పేలుడు జరిగిన వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాగా, దక్షిణ లెబనాన్‌లోని ఆక్రమిత ప్రాంతంలో ఉన్న ఇజ్రాయిల్ సైనిక స్థావరాల్లోని రాడార్ స్టేషన్‌పై బాంబు దాడికి బాధ్యత వహిస్తూ హిజ్బుల్లా ఒక ప్రకటన విడుదల చేసింది. రాడార్ సైట్, జెబెడిన్ సైట్, రాయిసత్ అల్-ఆలం సైట్‌పై పెద్ద సంఖ్యలో షెల్స్, గైడెడ్ క్షిపణులు ప్రయోగించి వాటిని దెబ్బతీసినట్లు తెలిపింది. శక్తిమంతుడు, తెలివైన దేవుడిదే విజయమని పేర్కొంది. మరోవైపు ఇజ్రాయిల్ కూడా హిజ్బుల్లాపై ప్రతిదాడులకు దిగినట్లు సమాచారం.

# దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే కిశోర్ కుమార్**



సూర్యాపేట : దళితబంధు పథకం అనేది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్థికంగా దళితులను బలోపేతం చేసేందుకే సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం రూపొందించారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ తెలిపారు. తిరుమలగిరి పట్టణంలోని నివాసంలో నాగారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన దళితబంధు లబ్ధిదారులతో దళిత బంధు పథకంపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత బంధు కింద మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి ఆర్థిక సహాయం అందజేస్తున్న పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. దళితుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. పది లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీతో లబ్ధి దారులకు అందజేస్తున్నామని వీటిని దళితులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నచ్చిన యూనిట్లను ఎంపిక చేసుకొని ఆర్థికంగా ఎదుగాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ కృషితోనే విద్యారంగం అభివృద్ధి

**- మంత్రి జగదీష్ రెడ్డి**



సూర్యాపేట : విద్యతోనే జీవితానికి వెలుగు వస్తుందని నమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితోనే తెలంగాణలో విద్యారంగం అభివృద్ధి చెందిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమే అన్నారు. జిల్లాలోని చివ్వెంల మండలంలో ఐలాపురం గ్రామం వద్ద 4.2 కోట్లతో నిర్మించిన టీటీడబ్ల్యూఆర్‌జేసీ బాలికల పాఠశాల, కళాశాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..అభివృద్ధి విద్యతోనే సాధ్యమని అందుకే కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించి భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఏదైనా సమాజంలో వెనుక బాటు తనానికి విద్య లేక పోవడమే కారణమన్నారు. ప్రస్తుత సమాజాన్ని పీడిస్తున్న కులాల అంతరాలు పోవాలంటే విద్య వల్లనే సాధ్యమవుతుందని నమ్మిన కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా వెయ్యి గురుకుల పాఠశాలలను నెలకొల్పినారని తెలిపారు. అందరూ చదువుకునేలా జ్యోతిరావు పూలే, బీఆర్ అంబేద్కర్, సంత్ సేవాలాల్ ప్రజలను విద్య వైపు మళ్లించే విధంగా పోరాటం చేశారని వారి ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్రంలో కేసీఆర్ పాలన సాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలలన్నీ అన్ని జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సంజీవ్ నాయక్, గ్రామ సర్పంచ్ బి సునీత, కళాశాల ఆర్సీ కే లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ మంజుల, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను వీడి మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



పాలకుర్తి, బీఆర్ఎస్‌లో వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు మామిండ్ల శ్రీహరి, మమిండ్ల బాలయ్య, సుంకరి బాల కృష్ణ, రేగుల కృష్ణ తదితరులు, అయ్యంగారిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముస్కు ఎల్లయ్య, దామెర ఉప్పలయ్య, ముస్కు సత్తయ్య, కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎండీ అసిఫ్ ఆధ్వర్యంలో పొడిషెట్టి శోభ, వసంత్ తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పాలకుర్తిలోని క్యాంపు కార్యాలయంలో వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. అలాగే దేవరుప్పుల మండలం పెద్ద తండా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ బిచ్చు, పాండు, వీరన్న, బిక్కు, నరసింహ, శర్ల, వెంకన్న, దిలీప్, యాదగిరి, అమర్ సింగ్ తదితరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముస్కు ఎల్లయ్య, దామెర ఉప్పలయ్య, ముస్కు సత్తయ్య, కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎండీ అసిఫ్ ఆధ్వర్యంలో పొడిషెట్టి శోభ, వసంత్ తదితరులు

## కుటుంబం ఎదుటే.. ఇజ్రాయిల్ అమ్మాయిని చంపిన హమాస్ ఉగ్రవాదులు



టెల్ అవీవ్: కుటుంబం ఎదుటే ఇజ్రాయిల్ అమ్మాయిని హమాస్ ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ సంఘటన నేపథ్యంలో ఆ ఇజ్రాయిలీ కుటుంబం భయంతో వణికిపోయింది. మిగతా ఇద్దరు పిల్లలను కాపాడుకునేందుకు ఎంతో ప్రయత్నించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పాలస్తీనాలోని గాజాపై ఆధిపత్యం చెలాయిస్తున్న హమాస్ శనివారం అనూహ్యంగా ఇజ్రాయిల్‌పై 5000 క్షిపణులతో దాడి చేసింది. అలాగే హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయిల్ నగరాల్లోకి ప్రవేశించి చెలరేగిపోయారు. ఇజ్రాయిల్ పౌరులపై కాల్పులు జరుపడంతోపాటు దారుణాలకు పాల్పడ్డారు. కాగా, ఇజ్రాయిల్‌లోని ఒక ఇంట్లోకి చొరబడిని హమాస్ ఉగ్రవాదులు ఒక కుటుంబాన్ని నిర్బంధించారు. తల్లిదండ్రుల ఎదుటే వారి కుమార్తెను కాల్చి చంపారు. ఆమె స్వర్గానికి వెళ్లిందని వారితో చెప్పారు. ఇది చూసి ఆ దంపతులు భయంతో అల్లాడిపోయారు. మిగతా ఇద్దరు పిల్లలను కాపాడుకునేందుకు ప్రయత్నించారు. ఇజ్రాయిల్‌కు చెందిన జర్నలిస్ట్ హనన్య నఫ్తాలీ ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేశారు. మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరంగా పేర్కొన్నారు. ఈ దారుణానికి పాల్పడిన హమాస్‌పై చర్యలు తీసుకోవాలని ప్రపంచ నాయకులను కోరారు.

## ఇప్పటివరకు దళితులను ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమే

**- మంత్రి ఎర్రబెల్లి**



మహబూబాబాద్ : ఇప్పటివరకు దళితులను అన్ని విధాల ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమే నని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం జిల్లాలోని తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో 33 మంది ఎస్సీ లబ్ధిదారులకు 75 గజాల స్థలాల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ..75 ఏళ్ల భారత స్వాతంత్రంలో కాంగ్రెస్,బీజేపీ పార్టీలు దళితులను అన్ని రకాల మోసం చేశాయన్నారు. కానీ, వారిని ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. దళితులకు దళిత బంధుతో పథకం అలమలు చేయడంతో వారి సామాజిక స్థితిగతులు మార్పు చెందాయన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తున్నది కేవలం మన తెలంగాణ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతికి స్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# హంగ్ వస్తే అధికారం ఎవరిది.?

అవకాశం ఉంది. ప్రస్తుతం బీఆర్ఎస్ తరువాత కాంగ్రెస్ ఎక్కువ సీట్లు సొంతం చేసుకునే అవకాశం ఉంది. బీజేపీ మూడో స్థానానికి పరిమితం అయిన ఆశ్చర్య పోవలసిన అవసరం లేదు. ఈ నేపథ్యంలో అధికారం కోసం బీఆర్ఎస్, బీజేపీ జట్టు కట్టిన ఆశ్చర్యం లేదనేది బీజేపీ నేతలు చేస్తున్న విమర్శ. అటు కాంగ్రెస్ కూడా ఇదే తరహ లోనే వ్యాఖ్యానిస్తోంది. దీంతో హంగ్ ఏర్పడితే గందరగోళ పరిస్థితులు ఏర్పడడం ఖాయం అని విశ్లేషకులు చెబుతున్నారు. మరి ఏం జరుగబోతుందో వేచిచూడాలి మరి.

# తెలంగాణలో రాహుల్ గాంధీ బస్సు యాత్ర

గ్యారెంటీలను జనాల్లోకి పూర్తిగా తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆ ఆరు గ్యారెంటీలను ప్రకటించిన రాహుల్ గాంధీ చేతనే వాటిని జనాల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ ప్లాన్ సిద్ధం చేసింది. తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా రాహుల్‌తో బస్సు యాత్రను చేపించాలని నిర్ణయించింది. ఇందుకు షెడ్యూల్, రూట్ మ్యాప్ కూడా సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే పాదయాత్రలు, బహిరంగ సభలతో ప్రజల్లోకి వెళ్లిన కాంగ్రెస్ బస్సు యాత్రతో మరింత చేరువ కావాలని ప్లాన్ చేసింది. అయితే ఈ బస్సు యాత్ర ఈ నెల 15 తర్వాత ప్రారంభం కానుండగా జాతీయ కాంగ్రెస్ అగ్రనేతలు ఇందులో పాల్గొని శ్రేణుల్లో జోష్ నింపనున్నారు. ఈ నెల 10న సాయంత్రం గాంధీ భవన్‌లో పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ భేటీలో ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, బస్సు యాత్రపై చర్చించి షెడ్యూల్, రూట్ మ్యాప్‌కు సంబంధించిన స్పష్టమై నిర్ణయం తీసుకోనున్నారు.

అయితే.. ఈనెల 15 నుంచే బస్సు యాత్ర ప్రారంభించాలని నేతలు ప్లాన్ చేస్తున్నారు. కాగా ఉత్తర తెలంగాణలో సాగే ఈ బస్సు యాత్రలో రాహుల్ గాంధీ పాల్గొననున్నట్టు సమాచారం. ఈ నెల 19, 20, 21వ తేదీల్లో మూడు రోజుల పాటు బస్సు యాత్రలో రాహుల్ గాంధీ పాల్గొంటారని తెలుస్తోంది. కేవలం రాహుల్ గాంధీ మాత్రమే కాకుండా.. ఈ యాత్రలో సోనియా గాంధీ, ప్రియాక గాంధీ కూడా పాల్గొనేలా ప్లాన్లు వేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. అయితే ఈ బస్సు యాత్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలను టచ్ చేస్తూ ముందుకు సాగేలా రూట్‌మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. యాత్రలో భాగంగా పలు కీలకమైన ప్రాంతాల్లో కార్నర్ మీటింగులు కూడా నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. టీ కాంగ్రెస్ ముఖ్యనేతలంతా ఈ యాత్రలో పాల్గొననున్నట్టు తెలుస్తోంది.

# కండువా మార్చినంత ఈజీగా పార్టీలు మారుతున్నారు

మార్చినంత ఈజీగా నేతలు పార్టీలు మారుతున్నారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన సిటిజన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఓ వ్యక్తి పార్టీ మారితే ఆ పార్టీలో ఉన్నప్పుడు వచ్చిన పదవికి కూడా రాజీనామా చేయాల్సిన అవకాశం ఉందన్నారు వెంకయ్య నాయుడు. మరోవైపు యువత కూడా రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

రాజకీయాల్లోకి రావాలంటే బ్యాక్‌గ్రౌండ్ అవసరం లేదన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తే రాజకీయాల్లో రాణించగలుగుతామని చెప్పుకొచ్చారు. సిద్ధాంతాలకు కట్టుబడి చేసే రాజకీయాల వల్ల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వెంకయ్య నాయుడు వివరించారు. యువత రాజకీయాల్లోకి రావటం ద్వారా భవిష్యత్తు తరాలకు మరింత ప్రయోజనం ఉంటుందని స్పష్టం చేశారు. చట్టసభల్లో ఆరోగ్యకరమైన చర్చలు జరిపి ప్రజలకు ఉపయోగపడే చట్టాలు రావాలని ఆకాంక్షించారు.

ఢిల్లీ టు అమరావతి లెక్క క్లియర్
కలిసి వస్తుందని అంచనా వేస్తోంది.

## సీఎం జగన్ కీలక సమావేశం

పొత్తులు సానుభూతి లెక్కలతో ప్రతిపక్షాలు ఎన్నికల ఫలితాలపైన నమ్మకం పెట్టుకున్నాయి. ఈ సమయంలో ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ నుంచి అమరావతి వరకు చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు తెర చాటు లెక్కలపైన ఫోకస్ చేసారు. ఎవరెవరు కలిసినా తన ఓట్ బ్యాంక్ పైనే గురి పెట్టారు.

రాష్ట్రంలో 87 శాతం మందికి అందుతున్న సంక్షేమం తిరిగి తనకు అధికారం నిలబెడుతుందనే నమ్మకంతో జగన్ ఉన్నారు. ప్రతీ ఇంటికి మంచి జరిగితేనే తనకు మద్దతు నిలవాలని పిలుపునిస్తున్నారు. ఇదే సమయంలో ఓట్ బ్యాంక్ మరింత పెంచుకొనే వ్యూహాలు అమలు చేస్తున్నారు. ప్రతీ ఇంటికి పార్టీ నేతలను దగ్గర చేసే కార్యాచరణ వేగవంతం చేసారు అందులో భాగంగా నేడు (9వ తేదీ, సోమవారం) పార్టీ నేతలతో ముఖ్యమంత్రి జగన్ కీలక సమావేశం ఏర్పాటు చేసారు.

## వై నాట్ 175..నో కాంప్రమైజ్

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పైన ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేయనున్నారు. అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వెళ్లి వారి దీవెనలు పొందేందుకు పార్టీ కేడర్ కు ముఖ్యమంత్రి రూట్ మ్యాప్ ఫిక్స్ చేయనున్నట్లు తెల్తోంది. దాదాపు 8 వేల మందికి పైగా ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ వారితో మమేకం అవ్వటంతో పాటుగా చంద్రబాబు అరెస్ట్ అవినీతి పైన ప్రతిపక్షాల ప్రచారాన్ని తిప్పి కొట్టేలా కొత్త కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు 13 చోట్ల సంతాలు చేసిన అంశాన్ని వివరించాలని భావిస్తున్నారు. దీని ద్వారా ఎన్నికల్లోగా ఢిల్లీ టు గల్లీ రాజకీయం ఎలా మారినా తన నమ్ముకున్న ఓట్ బ్యాంక్ తో ఎన్నికల కురుక్షేత్రానికి సిద్ధమవుతున్న జగన్ వై నాట్ 175 లో మాత్రం నో కాంప్రమైజ్ అంటున్నారు. దీంతో, ఈ కీలక సమావేశంలో జగన్ ఏం చెప్పబోతున్నారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# కేసీఆర్ ది వందేళ్ల ముందు చూపు

విశ్వనగర స్థాయి మౌలిక వసతులు కల్పిస్తూనే మరో వైపు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించే విధంగా తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిదిన్నరేండ్లుగా చేస్తున్న అభివృద్ధి యజ్ఞం కొనసాగుతునే ఉన్నదని కేటిఆర్ చెప్పారు. సంక్షేమ పథంలో భాగంగా నిరుపేదలు ఆత్మగౌరవంతో బతికేలా డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఐటీ రంగంలో మరింత అభివృద్ధి సాధించే కొత్త కంపెనీలు, ఆహ్లాదకరమైన జీవన శైలి కోసం ఔటర్‌పై సైకిల్ ట్రాక్, నగరానికి తలమానికంగా మార్చేలా మూసీ సుందరీకరణ ఇలా బహుముఖ ప్రణాళికలకు శ్రీకారం చుడుతూ అమలు చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం దూసుకు పోతున్నదని ఆశా భావం వ్యక్తం చేశారు. నగరాన్ని బెస్ట్ లివింగ్ సిటీగా మార్చే క్రమంలో భాగంగా గత నెల రోజుల్లోనే వేల కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులకు పునాది రాయి పడింది. మరికొన్ని ప్రారంభం కూడా జరిగాయి చెప్పారు. మంత్రులు హరీశ్‌రావు, తలసాని, సబిత, మహమూద్ అలీ, మల్లారెడ్డి సహా నగర ఎమ్మెల్యేలు విరామం లేకుండా చేస్తున్న ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో గ్రేటర్ హైదరాబాద్‌లో జాతర వాతావరణం నెలకొన్నదని వెల్లడించారు. అనతి కాలంలోనే కండ్ల ముందు నగర రూపు రేఖలు ఊహించనిరీతిలో మారుతుండటంతో నగరంలో ఏ మూలకు వెళ్లినా ప్రజల్లో అభివృద్ధిపైనే విస్తృతంగా చర్చ కొనసాగుతున్నదని మంత్రి కేటిఆర్ అన్నారు.

# బీజే పీ చీఫ్ కు తేల్చి చెప్పిన రాములమ్మ

ఉన్నారు. బీఆర్ఎస్ వర్సస్ బీజేపీ అని తొలుత భావించిన ఎన్నికల సమరం ఇప్పుడు మారినట్లు కనిపిస్తోంది. బండి సంజయ్ ను పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించటం పైన కొందరు పార్టీ నేతలు అసంతృప్తితో ఉన్నారు. కొంత కాలంగా పార్టీ వ్యవహారాల పైన అసంతృప్తిగా ఉన్న ఫైర్ బ్రాండ్ విజయ శాంతి తాజాగా పార్టీ చీఫ్ నడ్డాతో సమావేశమయ్యారు.

## ఎంపీగా పోటీ చేయాలని

పార్టీ వ్యవహారాలపైన చర్చించారు. వచ్చే ఎన్నికల్లో తన పోటీ పైన నడ్డా ముందు కొత్త ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. విజయశాంతి వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయాలని కోరుకుంటున్నారు. మల్కాజ్ గిరి స్థానం కేటాయించాలని అభ్యర్ధించినట్లు సమాచారం. తనకు మల్కాజ్ గిరి స్థానం పైన స్పష్టత ఇవ్వాలని కోరారు. ఇదే సీటు కోసం పార్టీ సీనియర్ నేత మురళీధర రావు ఆశలు పెట్టుకున్నారు. సీటు కోసం ఆయన ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే, ముందుగా అసెంబ్లీ బరిలోకి దిగాలని విజయశాంతికి పార్టీ చీఫ్ నడ్డా సూచించినట్లు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికలకు ఇంకా సమయం ఉండటంతో ముందుగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం పని చేయాలని కోరినట్లుగా సమాచారం. లోక్ సభ సీటు పైన పార్టీలో చర్చించాల్సి ఉంటుందని చెప్పారని తెలుస్తోంది.

## రాములమ్మ నెక్స్ట్ స్టెప్

బీజేపీ అసెంబ్లీ అభ్యర్దుల ఎంపిక కసరత్తు కొనసాగుతోంది. విజయశాంతి గతంలో ఎంపీగా పని చేసి ఉండటంతో వచ్చే ఎన్నికల్లో మెదక్ అసెంబ్లీ నుంచి బీజేపీ అభ్యర్దిగా పోటీ చేస్తారని ప్రచారం సాగింది. ఇప్పటికే మెదక్ నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్దులు ఖరారరయ్యారు. ఇక విజయశాంతి తాను లోక్ సభకు పోటీ చేయాలని తేల్చి చెప్పటంతో ఆ దిశగా స్పష్టమైన హామీ వస్తేనే తిరిగి పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. తాజాగా పార్టీలో అసంతృప్తితో ఉన్న వారికి ఎన్నికల బాధ్యతలు అప్పగించారు. ఇప్పుడు విజయశాంతి డిమాండ్ స్పష్టం కావటంతో పార్టీ నుంచి ఎటువంటి హామీ ఇస్తారు ఇప్పుడు విజయశాంతి తదుపరి నిర్ణయం ఏంటనేది స్పష్టత రావాల్సి ఉంది.

# పొత్తు ముంచినా, తేల్చినా ఆ ఇద్దరిపైనే బాధ్యత

కార్యాచరణ నిర్ణయించేందుకు రెండు పార్టీల నుంచి నేతలతో సమన్వయ సంఘం ఏర్పాటుకు నిర్ణయించారు. ఇప్పటికే రెండు పార్టీల నుంచి ఈమేరకు నాయకత్వ బాధ్యతలను ఖరారు చేసారు. ఈ కమిటీ రెండు పార్టీల కార్యక్రమాలతో పాటుగా ఎన్నికల్లో సీట్ల వరకు అధినేతలకు తమ సూచనలు ఇవ్వనుంది.

## సమన్వయ బాధ్యతలు

జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ పేరు ప్రకటించారు. టీడీపీ నుంచి యనమల ఈ కమిటీకి నాయకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు మాజీ స్పీకర్లు సీనియర్లు కావటంతో వీరికి రెండు పార్టీల అధినేతలు బాధ్యతలు అప్పగించేందుకు సిద్దమయ్యారు. బీజేపీ నిర్ణయం ఎలా ఉన్నా ముందు ఈ రెండు పార్టీలు కలిసి ఎన్నికలకు సిద్దం కావాలని డిసైడ్ అయ్యారు. జనసేన నుంచి మనోహర్ తో పాటుగా మహేందర్ రెడ్డి, కందుల దుర్గేష్, యశస్విని, గోవింద్, బొమ్మిడి నాయకర్ ను పవన్ నియమించారు. అదే విధంగా టీడీపీ నుంచి యనమలతో పాటుగా మరో అయిదుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. అందులో మూడు రీజియన్ల నుంచి ముగ్గురు సీనియర్లతో పాటుగా ఒక మహిళా నేతకు అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ కమిటీ ప్రకటిస్తారని టీడీపీ నేతలు చెబుతున్నారు.

## పొత్తుల్లో కీలకంగా

అటు చంద్రబాబు కేసులు సుప్రీం, ఏసీబీ కోర్టులో సోమవారం ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని టీడీపీ నేతలు అంచనా వేస్తున్నారు. కోర్టు తీర్పు తరువాత కార్యాచరణ ఖరారు చేయాలని భావిస్తున్నారు. చంద్రబాబు బయటకు వస్తే వెంటనే కలిసేందుకు పవన్ సిద్దంగా ఉన్నారని సమాచారం. అదే సమయంలో ఈ ఇద్దరు సీనియర్లకు సమన్వయ బాధ్యతలు అప్పగించటం ద్వారా పొత్తుల లెక్కల్లో సహజంగా ఎదురయ్యే సమస్యలను పరిష్కరించగలుగుతారని భావిస్తున్నారు. దీంతో, ఈ ఇద్దరి సీనియర్లు తీసుకొనే నిర్ణయాలు పొత్తులపైన ప్రభావం చూపున్నాయి. తుది నిర్ణయాలు చంద్రబాబు - పవన్ స్థాయిలో ఉండనున్నాయి. దీంతో, నేడు (సోమవారం) న్యాయస్థానల్లో పరిణామాల ఆధారంగా ఈ రెండు పార్టీల రాజకీయ కార్యాచరణ ఖరారయ్యే అవకాశం ఉంది.

# 62 పేర్లతో ఫస్ట్ లిస్ట్.?

జరనున్న నేపథ్యంలో ఆ సమావేశం తర్వాత లిస్ట్ విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థుల తొలి జాబితా పేరుతో ఓ లిస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లిస్టులో 62 మంది అభ్యర్థుల పేర్లు ఉండగా అందులో చాలా వరకు సీనియర్ నేతలు ఉండటం గమనార్హం. అయితే ఇప్పటివరకు ఒకే కుటుంబం నుంచి ఇద్దరిని ఛాన్స్ ఇవ్వకూడదంటూ టికెట్ల పంచాయితీ నడుస్తుండగా ఈ లిస్టులో మాత్రం ఒకే కుటుంబం నుంచి ఇద్దరి పేర్లు ఉండటం గమనార్హం. ఉత్తమ్ దంపతులతో పాటు మైనంపల్లి తండ్రీకొడుకులకు రెండు చోట్ల నుంచి టికెట్లు ఇచ్చినట్టు ఈ లిస్టులో ఉంది. అయితే ఈ లిస్టు ఎంత వరకు అధికారికమైనదో కాదో తెలియదు కానీ సీనియర్లందరితో పాటు ఈ మధ్యే కాంగ్రెస్‌లో చేరిన అభ్యర్థులందరికీ తాము కోరుకున్న స్థానాల నుంచే అవకాశం కల్పించినట్టుగా ఉంది. మరి ఈ లిస్ట్ ఎంత వరకు నిజమో అధికారికంగా ప్రకటించే వరకు వేచి చూడాల్సిందే.

## వాళ్లు పోటీ చేస్తున్న స్థానాలేంటో ఓ లుక్కేసుకోండి

1. కొడంగల్ : రేవంత్‌రెడ్డి
2. మధిర : భట్టివిక్రమార్క
3. హుజూర్‌నగర్ : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
4. నల్లగొండ : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
5. మంథని : శ్రీధర్‌బాబు
6. సంగారెడ్డి : జగ్గారెడ్డి
7. భద్రాచలం : పొదెం వీరయ్య
8. ములుగు : సీతక్క
9. జగిత్యాల : జీవన్‌రెడ్డి
10. కొత్తగూడెం: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
11. పాలేరు : తుమ్మల నాగేశ్వర్‌రావు
12. నాగార్జున సాగర్ : జానారెడ్డి
13. కోదాడ : పద్మావతి రెడ్డి
14. నకిరేకల్ : వేముల వీరేశం
15. భువనగిరి: కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
16. వరంగల్ ఈస్ట్ : కొండా సురేఖ
17. భూపాలపల్లి: గండ్ర సత్యనారాయణ
18. వర్ధన్నపేట : కేఆర్ నాగరాజు
19. పాలకుర్తి : ఝాన్సీరెడ్డి
20. నర్సంపేట : దొంతి మాధవరెడ్డి
21. మంచిర్యాల : కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు
22. ఆదిలాబాద్ : కంది శ్రీనివాస్ రెడ్డి
23. ఆసిఫాబాద్ : శ్యామ్‌నాయక్
24. చెన్నూరు: నల్లాల ఓదెలు
25. ముథోల్ : డాక్టర్ కిరణ్‌కుమార్
26. సిర్పూర్ : రావి శ్రీనివాస్
27. నిర్మల్ : కూచాడి శ్రీహరిరావు
28. బెల్లంపల్లి : గడ్డం వినోద్‌కుమార్
29. వేములవాడ : ఆది శ్రీనివాస్
30. కోరుట్ల : జువ్వాడి నర్సింగరావు
31. సిరిసిల్ల : కేకే మహేందర్‌రెడ్డి
32. మానకొండూరు : కవ్వంపల్లి సత్యనారాయణ
33. పెద్దపల్లి : విజయ రమణారావు
34. కామారెడ్డి : షబ్బీర్ అలీ
35. బాల్కొండ : సునీల్ రెడ్డి
36. నిజామాబాద్ అర్బన్: ధర్మపురి సంజయ్
37. బోధన్ : సుదర్శన్‌రెడ్డి
38. ఎల్లారెడ్డి : మదన్‌మోహన్‌రావు
39. బాన్సువాడ : సుభాష్ రెడ్డి
40. ధర్మపురి : అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
41. జహీరాబాద్ : ఎ.చంద్రశేఖర్
42. అందోల్ : దామోదర రాజనర్సింహ
43. మెదక్ : మైనంపల్లి రోహిత్‌రావు
44. గజ్వేల్ : నర్సారెడ్డి
45. తాండూరు : కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
46. పరిగి : రామ్మోహన్ రెడ్డి
47. వికారాబాద్ : గడ్డం ప్రసాద్‌కుమార్
48. శేరి లింగంపల్లి: ఎం.రఘునాథ యాదవ్
49. మల్కాజిగిరి : మైనంపల్లి హన్మంతరావు
50. ఇబ్రహీంపట్నం : మల్‌రెడ్డి రంగారెడ్డి
51. నాంపల్లి : ఫిరోజ్‌ఖాన్
52. షాద్‌నగర్ : వీరవల్లి శంకర్
53. కొల్లాపూర్ : జూపల్లి కృష్ణారావు
54. అచ్చంపేట : వంశీకృష్ణ
55. అలంపూర్ : సంపత్‌కుమార్
56. కల్వకుర్తి : కసిరెడ్డి నారాయణరెడ్డి
57. నాగర్ కర్నూల్ : కూచకుళ్ల రాజేష్ రెడ్డి
58. నారాయణపేట : ఎర్ర శేఖర్
59. మహబూబ్‌నగర్ : యెన్నం శ్రీనివాసరెడ్డి
60. గద్వాల్ : సరితా తిరుపతయ్య
61. జడ్చర్ల : అనిరుధ్‌రెడ్డి
62. ఆలేరు : బీర్ల ఐలయ్య

# టీఎస్ఆర్టీసీ ఛైర్మన్‌గా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి బాధ్యతల స్వీకరణ

ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, తదితరులు పాల్గొన్నారు. కాగా, ముత్తిరెడ్డి టీఎస్ఆర్టీసీ ఛైర్మన్‌గా రెండు సంవత్సరాలు కొనసాగే అవకాశం ఉంది. ఇప్పటి వరకు టీఎస్ఆర్టీసీ ఛైర్మన్ గా బాజిరెడ్డి గోవర్ధన్ కొనసాగిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో తాజాగా, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మరోవైపు, జనగామ నుంచి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి టికెట్ దక్కుతుందా.? లేదా.? అనేది ఉత్కంఠగా మారింది. జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్ రెడ్డిని ప్రకటించేందుకు బీఆర్ఎస్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అసంతృప్తితో ఉన్న ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి టీఎస్ఆర్టీసీ ఛైర్మన్ పదవిని కట్టబెట్టినట్లు తెలుస్తోంది. మరికొందరు అసంతృప్తులకు కూడా ఇలాంటి పదవులు ఇచ్చి బుజ్జగించే పనిలో పడింది బీఆర్ఎస్. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు కూడా బీఆర్ఎస్ టికెట్ నిరాకరించిన విషయం తెలిసిందే. ఈ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి కడియం శ్రీహరి పోటీలో ఉంటారని ఇప్పటికే సీఎం కేసీఆర్ విడుదల చేసిన జాబితా ఖరారు చేసింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రైతుబంధు ఛైర్మన్‌గా తాటికొండ రాజయ్యను నియమించింది ప్రభుత్వం. మరోవైపు, రాష్ట్ర ఎంబీసీ ఛైర్మన్‌గా నందికంటి శ్రీధర్, మిషన్ భగీరథ వైఎస్ ఛైర్మన్‌గా ఉప్పుల వెంకటేష్ గుప్తా నియమితులయ్యారు. వీరి నియామకాలపై తెలంగాణ సర్కారు వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేసింది.

# బీజేపీ ప్రకటించే తొలి జాబితా.?

విక్రమ్ గౌడ్, మహేశ్వరం: అందెల శ్రీరాములు యాదవ్, సికింద్రాబాద్: బండ కార్తీక రెడ్డి, కల్వకుర్తి : తల్లోజు ఆచారి, గద్వాల: డీకే అరుణ, మహబూబ్ నగర్: జితేందర్ రెడ్డి, తాండూరు: కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం: బూర నర్సయ్య గౌడ్, కుత్బుల్లాపూర్: కూన శ్రీశైలం గౌడ్, భువనగిరి: గూడురు నారాయణ రెడ్డి, ఆలేరు: కాసం వెంకటేశ్వర్లు, చొప్పదండి: బొడిగే శోభ, వరంగల్ తూర్పు: ఎర్రబెల్లి ప్రదీప్ రావు, భూపాలపల్లి: చందుపట్ల కీర్తి రెడ్డి, వేములవాడ: చెన్నమనేని వికాస్ రావు, ఆదిలాబాద్: పాయల్ శంకర్, బోథ్: సోయం బాపూరావు, ఆర్మూర్: ధర్మపురి అరవింద్, మనుగోడు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సూర్యపేట: సంకినేని వెంకటేశ్వర్లు, పరకాల: గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, దుబ్బాక్: రఘునందన్ రావు, వర్ధన్నపేట: కొండేటి శ్రీధర్, మహబూబాబాద్: హుస్సేన్ నాయక్, నర్సంపేట: రేవూరి ప్రకాశ్ రెడ్డి, నిర్మల్: మహేశ్వర్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్: విజయరామారావు, రాజేంద్రనగర్: తోకల శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పశ్చిమ: ఏనుగుల రాకేశ్ రెడ్డి.

## కలలోనూ ఊహించని ఐటీ అడుగులు

దేశంలో ఐటీ అంటేనే బెంగళూరు నగరం. కానీ ఈ తొమ్మిదిన్నరేండ్లలో ఆ నగరాన్ని వెనక్కి నెట్టి ఐటీలో మేటిగా నిలిచింది హైదరాబాద్ నగరం అని మంత్రి కేటిఆర్ సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా హైదరాబాద్‌లో ఐటీ అంటే వెస్ట్ సిటీ. తెలంగాణ సర్కారు ఆ గమనాన్నీ మార్చి ఐటీ వెలుగులు నలుదిశలా వ్యాపించేలా చర్యలు తీసుకున్నదన్నారు. ఇందులో భాగంగా తూర్పు నగరంలోనూ ఐటీ టవర్లు వస్తున్నాయి. అయితే పాత నగరంలో ఐటీ పార్కు అనేది ఎవరూ కలలో కూడా ఊహించలేదు. ఏకంగా రూ.700 కోట్లతో 21 అంతస్తుల ఐటీ టవర్ నిర్మాణానికి మలక్‌పేటలో స్వయంగా నేనే శంకుస్థాపన చేయడమనేది హైదరాబాద్ చరిత్రలోనే ఓ కీలక పరిణామం. రానున్న రోజుల్లో పాత నగరంలోనూ టెకీల సందడి కనిపించనున్నది. అంతేకాదు హైటెక్ సిటీలో మాదిరిగా మెట్రో స్టేషన్ నుంచి ఈ ఐటీ టవర్‌కు స్కైవాక్ కూడా నిర్మాణం కానున్నదని వెల్లడించారు.

## అంతర్జాతీయ పెట్టుబడులకు స్వర్గధామం

నగర శివారు అంతర్జాతీయ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని మంత్రి చెప్పారు. గత నెల రోజుల్లోనే వేలాది కోట్ల పెట్టుబడులు రావడం విశేషమన్నారు. చందనవెల్లిలో సింటెక్స్ రూ.350 కోట్లు, కిటెక్స్ రూ.1200 కోట్ల పెట్టుబడులతో ముందుకు రాగా ఆ కంపెనీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అదేవిధంగా జీనోమ్ వ్యాలీలో రూ.200 కోట్ల బీఎస్ఈ, రూ.వెయ్యి కోట్లతో యూరోఫైన్స్ ముందుకు రాగా వాటికి కూడా శంకుస్థాపన చేయడం సంతోషం అని చెప్పారు.

## పర్యావరణహితంగా

హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణాను పర్యావరణహితంగా మార్చేందుకు అడుగులు మొదలయ్యాయి. ఏకంగా వెయ్యి గ్రీన్ బస్సుల లక్ష్యంగా తొలి విడతగా 25 బస్సులు అందుబాటులోకి వచ్చాయి. జీరో పొల్యూషన్ ప్రాతిపదికన ఈ బస్సులు సేవలు అందించనున్నాయి. ఇలా హైదరాబాద్ విశ్వ నగరం అభివృద్ధి చెందడం గర్వించదగ్గా విషయం అని వెల్లడించారు.

# ఉప్పల్ కాంగ్రెస్ కు ఆర్ఎల్ఆరే సరైన నాయకుడు

**- ఆర్ఎల్ఆర్ కు టికెట్ ఇస్తే గెలుపు తథ్యం**
**- కార్యకర్తలు, నాయకులు అంత ఆర్ఎల్ఆర్ వెంబటే**



**నాచారం (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గ సోషల్ మీడియాలో ఎక్కడ విన్న ఒక పేరే వినిపిస్తున్నది ఆ పేరే ఖయ్యూం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇతను ఈ మధ్య స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యే, మల్లాపూర్, నాచారం డివిజన్ కార్పొరేటర్ల పైన వీళ్లు చేస్తున్నటువంటి అవినీతిపైన వీళ్ళు ప్రోత్సహిస్తున్నటువంటి భారీ అక్రమ నిర్మాణాల పైన, అలాగే ప్రభుత్వ వైఫల్యాను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ధైర్యంగా ప్రజా గొంతుకై నిరంతరం పోరాడుతున్నటువంటి వ్యక్తి ఖయ్యూం ముఖ్యంగా మల్లాపూర్ డివిజన్లో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి డివిజన్ మొత్తం అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ తన జేబు నింపుకుంటున్న మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అని ఇతను కార్పొరేటర్ కాకముందు ఇతనికి ఆస్తిపాస్తులు ఎక్కువగా లేవని కార్పొరేటర్ అయ్యాక కోట్లకు పడగలేత్తారని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఖయ్యూం చెప్పుకొచ్చారు. ఇకఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుర చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ప్రజాబంధువు రాగిడి లక్ష్మారెడ్డి సేవలు చూసుకుంటే గత 25 సంవత్సరాల నుండి ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలని అలాగే ఉప్పల్ నియోజక వర్గ ప్రజలనిఅందర్నీ అన్ని విధాలుగా ఆదుకుంటూ వాళ్లకు చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారు. ఇవాళ ఉప్పల్ నియోజకవర్గంలో చూసుకుంటే కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండడానికి ముఖ్య కారణం రాగిడి లక్ష్మారెడ్డి మాత్రమే ఉప్పల్ గడ్డ ఆర్ ఎల్ ఆర్ అడ్డ అనే విధంగా ఇవాళ ఉప్పల్ నియోజకవర్గ పరిస్థితి ఉందని వాళ్ల తల్లి పేరిట మధురచారిటబుల్ ట్రస్ట్ స్థాపించి గత25 సంవత్సరాల నుండి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ శిబిరాలలోఎలాంటి వ్యాధి కైనా ఒక్క పైసా ఖర్చు లేకుండా ఎన్నో నిరుపేదవందలకుటుంబాలకు కంటి అద్దాలు పంపిణీ చేయడం అలాగే వందల నిరుపేద కుటుంబీకులకు ఖరీదుతో కూడుకున్నటువంటి కంటి ఆపరేషన్లు చేపించడం జరిగిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల రోగాలకు ఒక పైసా ఖర్చు లేకుండా అన్ని తన ట్రస్టు ద్వారానే భరిస్తూ వాళ్లకు ఒక కొత్త జీవాన్ని ఆర్ ఎల్ ఆర్ ఇస్తున్నారన్నారు. చదువుకోడానికి స్తోమత లేక మద్యాంతరంగా చదువు ఆపేసిన చదువుకోవడానికి స్తోమత లేనినిరుపేద వందల కుటుంబాలకు ఇవాళ ఆయన ట్రస్టు ద్వారా చదువుకు అయ్యే అన్ని ఖర్చులు భరించడం జరుగుతుందన్నారు. ఉపాధి లేని ఎన్నో వందల కుటుంబాలకు కుట్టుమిషన్లు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తూవాళ్లకు జీవనోపాధి కల్పించడం జరిగిందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటి కాదు రెండు కాదు ఉప్పల్ నియోజకవర్గంలో కొన్ని వందల కుటుంబాలకు ఆదుకున్నటువంటి ఘనత ఒక ఆర్ ఎల్ ఆర్ కే దక్కుతుందన్నారు. అన్ని అర్హతలు ఉన్న గతంలో రెండు సార్లు ఎమ్మెల్యే టికెట్ దక్కకపోయినా అధైర్య పడకుండా ఉప్పల్ నియోజకవర్గంలో కార్యకర్తలని అలాగే పార్టీని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తీర్చే ఏకైక నాయకుడు ఆర్ ఎల్ ఆర్ అని ఇక్కడ అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం బిఎల్ఆర్ ధన ప్రవాహాన్ని మంచినీళ్ల ప్రవహింప చేస్తున్నారు. ఇక్కడ ఉన్నటువంటి స్థానిక ఎమ్మెల్యే బీతి సుభాష్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోఎక్కడికెళ్లిననిరసన సగలు తగులుతున్నాయి దళిత బంధు విషయంలో ఎక్కువగా కమిషన్ తీసుకున్న ఎమ్మెల్యేగా సుభాష్ రెడ్డి పేరు నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఏ విషయంలో చూసుకున్న బీఆర్ఎస్ పార్టీ పైన ఉప్పల్ నియోజకవర్గంలో వ్యతిరేకత చాలా ఉంది. ఈ వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అటు బి ఎల్ ఆర్ ధన ప్రవాహాన్ని తట్టుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ నుండి ప్రజా బంధువు అందరివాడు అయినటువంటి ఆర్ ఎల్ ఆర్ కె ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయన అభిమానులు అన్ని వర్గాల వర్గాలవ్యక్తులు కోరుకుంటున్నారు. అతనికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినట్టయితే ప్రాణాలు పణంగా పెట్టైనా సరే ఆర్ ఎల్ ఆర్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఖయ్యూం తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని కచ్చితంగా ఆర్ ఎల్ ఆర్ ని అసెంబ్లీకి పంపిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఖయ్యూం పేర్కొన్నారు.



# అక్కడికి వెళ్లడం చాలా ఇష్టం..

## ఓపెన్ అయిన కరీనా కపూర్

ప్రయాణాల్ని ప్రేమించే సినీతారల్లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా ముందు ఉంటుంది. విహార యాత్రల్లో భాగంగా ఆమె విభిన్న ప్రదేశాలను సందర్శిస్తూ ఉంటుంది. వాటిలో తనకేం ఇష్టం, ప్రయాణ సమయంలో ఎలాంటి డైట్ ఇష్టపడుతుంది, ఇంకా ఏమేం చూడాలనుకుంటున్నది.. రకరకాల సంగతుల్ని చెప్పుకొచ్చిందిలా..నాకు ప్రయాణాలంటే ఇష్టం కాబట్టి, మీ ఫేవరెట్ డెస్టినేషన్ ఏంటి? అని అడుగుతుంటారు. నాకు, సైఫ్‌కు స్విట్జర్లాండ్ చాలా ఇష్టం. మేమిద్దరమే అయితే అక్కడికే వెళతాం. అదే స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసివెళ్లాలంటే బీచ్‌లు ఇష్టం. అక్కడైతే నీళ్లతో ఆడుతూ సరదాగా గడపొచ్చు. షాపింగ్ కోసం వెళ్లాలనుకుంటే దుబాయ్, న్యూయార్క్ ఎంచుకుంటా. మొత్తానికి నాకిష్టమైన ప్రదేశం అన్నది నేను వెళుతున్న సందర్భాన్ని బట్టి ఉంటుందన్న మాట!ఇండియాలో అయితే లద్దాక్, రాజస్థాన్ బాగా నచ్చుతాయి. నేను షూటింగ్ కోసం లద్దాక్ చాలాసార్లు వెళ్లాను. వెళ్లిన ప్రతిసారీ మరింత అందంగా, ప్రత్యేకంగా కనిపిస్తుంది. రాజస్థానీ రుచులు వారెవ్వా అనిపిస్తాయి. చుట్టూ కనిపించే నిండైన రంగులు పండుగ వాతావరణాన్ని తలపిస్తాయి.ఇక, ఎయిర్‌పోర్ట్ లుక్ గురించి చెప్పాలంటే.. ప్రయాణాల్లోనూ అందంగా ఎలా కనిపిస్తారని నన్ను అడుగుతుంటారు. జర్నీకి ముందు, తర్వాత కూడా నేను చక్కగా నిద్రపోతా. మొదట్లో జెట్‌లాగ్ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు కూడా అలా అనిపిస్తే బాగా నిద్రపోతా, నీళ్లు తాగుతా. మజిలీ చేరగానే ముందు నేను చేసే పని, ప్రశాంతంగా గ్రీన్ టీ తాగడం. అది ప్రయాణ బడలికను పోగొడుతుంది.నాకు విదేశీ రుచుల కంటే ఇంటి భోజనమే ఇష్టం. ఎక్కడికి వెళ్లినా ఇటాలియన్ వంటకాలతో పాటు రెడ్‌వైన్ నా ఫేవరెట్లుగా ఉంటాయి. బయట రిస్క్ ఎందుకులే అనిపించినప్పుడు మాత్రం శాకాహారం తింటాను.మనం నిజమైన పాఠాలను పుస్తకాల నుంచి కంటే బయటి ప్రపంచం నుంచే నేర్చుకుంటాం. ఎన్నో ప్రదేశాలు తిరిగా. ఇన్నాళ్లలో ఒక విదేశీ భాషో, ఒక సాహస క్రీడో, పోనీ ఫొటోగ్రఫీనో.. నేర్చుకుని ఉంటే బాగుండేది కదా అనిపిస్తూ ఉంటుంది అప్పుడప్పుడు. నేను వెళ్లాలనుకుంటున్న ప్రదేశాలు చాలానే ఉన్నాయి. అందులో ముందుగా.. చైనా, మచుపిచ్చు చూడాలనుంది. అంటార్కిటికా సాహసయాత్ర చేయాలి. మనదేశంలో ఈశాన్య రాష్ట్రాలు.. ముఖ్యంగా మేఘాలయ వెళ్లాలి. అక్కడి టీ తోటల అందాలను ఆస్వాదించాలి.

## లియో థర్డ్ సింగిల్ అప్‌డేట్..
## ఈ సారి స్పీకర్లు మోత మోగాల్సిందే..!



లియో సినిమాపై రోజు రోజుకు అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. మాస్టర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీళ్ల కాంబోలో సినిమా తెరకెక్కడం, పైగా LCU'లో భాగంగా సినిమా తెరకెక్కున్నట్లు వార్తలు రావడంతో లియోపై ఎక్కడలేని హైప్ పెరిగింది. దానికి తోడు విక్రమ్ వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత లోకేష్ తెరకెక్కిస్తున్న సినిమా ఇదే కావడంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. ఇక ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్‌లు సైతం మిలియన్‌లలో వ్యూస్‌ను సాధించి.. తమిళనాట సెన్సేషన్ క్రియేట్ చేశాయి. ఇక సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతుడంటంతో మేకర్స్ సైతం బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్‌లు ప్రకటిస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నారు. తాజాగా ఈ సినిమా మూడో పాటకు సంబంధించిన ఓ క్రేజ్ అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.ఈ సినిమాలోని థర్డ్ సింగిల్ రేప రిలీజ్ కానున్నాయి. ఇప్పటికే రిలీజైన నా రెడీ, బడాస్ సాంగ్స్ తమిళ తంబీలను తెగ ఆకట్టుకున్నాయి.

అయితే తెలుగులో మాత్రం ఇప్పటివరకు ఒకటే పాట రిలీజైంది. అయితే అది కూడా శ్రోతలను ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. పాన్ ఇండియా రిలీజ్ కాబట్టి ఈ సారి కాస్త పెద్ద ఎత్తున ప్రమోషన్‌లు గట్రా ప్లాన్ చేస్తున్నారట. మరీ ముఖ్యంగా తెలుగులోనూ ఈ సినిమా ప్రమోషన్‌లు భారీ ఎత్తులో జరపాలని చూస్తున్నారట. ఎందుకంటే ఇటీవల కాలంలో తెలుగులో డబ్ అయిన కొన్ని తమిళ సినిమాలు ఊహించని రేంజ్‌లో కలెక్షన్‌లు కొల్లగొట్టాయి. దాంతో ఈ సినిమాను పెద్ద లెవల్లో ప్రమోట్ చేసి సినిమాపై క్రేజ్‌ను మరింత తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నారు.



# కాలేజీ రోజుల్లో ప్రేమ పేరుతో చీట్ చేశాడు..

## -అసలు విషయం బయటపెట్టిన నుపుర్

'వన్- నేనొక్కడినే' సినిమాతో తెలుగువారికి పరిచయమైన అందాల తార కృతి సనన్‌కు నూపుర్ స్వయానా చెల్లెలు. ఢిల్లీలో పుట్టిపెరిగింది. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి మ్యూజిక్‌లో పట్టా అందుకుంది. తర్వాత అవకాశాల కోసం ముంబైకి మకాం మార్చింది. తన కల నిజం చేసుకుంది. 2015లో నూపుర్ మ్యూజికల్ జర్నీ మొదలైంది. యూట్యూబ్‌లో ఆమె ప్రజెంట్ చేసిన 'బేకరార్ కర్‌కే' పాట లక్షల వ్యూస్ సొంతం చేసుకుంది. అదో సంచలనం. ఆ పాటతో నూపుర్ రాత్రికి రాత్రే సూపర్ స్టార్ అయింది. తర్వాత కూడా వరుసగా యూట్యూబ్ మ్యూజిక్ ఆల్బమ్స్ చేస్తూ.. వ్యూయర్ల మనసులు కొల్లగొట్టింది. తన అక్క కృతి సినిమాల్లో ఉన్నప్పటికీ.. నూపుర్ యాక్టింగ్ మీద పెద్దగా మనసు పారేసుకోలేదు. ఒకవేళ అవకాశం వస్తే సత్తా చూపడానికి నటనలో శిక్షణ కూడా తీసుకుంది.2019లో 'ఫిల్‌హాల్ 2' సినిమాతో నూపుర్ తెరంగేట్రం చేసింది. అందులో సీనియర్ యాక్టర్ అక్షయ్‌కుమార్‌కు దీటుగా నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ సినిమా రాకతో ఆమె ఫ్యాన్ ఫాలోయింగ్ మరింత పెరిగింది. అందానికి మించిన అభినయంతో సినీలవర్స్ కలలరాణి అనిపించుకుంది. తాజాగా రవితేజ హీరోగా తెరకెక్కుతున్న 'టైగర్ నాగేశ్వర రావు'లో నాయికగా కనిపించనుంది. తన అక్క కృతి సనన్ లాగే తెలుగులో సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంటానని చెబుతున్నది నూపుర్. 'పాప్ కౌన్' కామెడీ వెబ్‌సిరీస్‌తో ఓటీటీ ప్రేక్షకులకూ దగ్గరైంది నూపుర్. 'అన్ని తరహా పాత్రల్లో మెప్పించినప్పుడే పరిపూర్ణ నటిగా గుర్తింపు సాధ్యమవుతుంది. ముఖ్యంగా కామెడీ పండించడం కష్టం. కెరీర్ ఆరంభంలోనే 'పాప్ కౌన్' సిరీస్ ద్వారా హాస్య ప్రధాన పాత్ర పోషించే అవకాశం రావడం అదృష్టమే! నా పెర్ఫార్మెన్స్‌కు మంచి రెస్పాన్స్ రావడంతో మరింత హ్యాపీగా ఫీలయ్యా' అని గుర్తుచేసుకుంటుంది ఈ నటి. "ప్రేమను వర్ణించడానికి మాటలు సరిపోవు.. అని భారీ భారీ డైలాగులు చెబుతుంటారు. అసలు నిర్వచనమంటూ ఉంటే కదా ప్రేమ గురించి చెప్పడానికి? నా కాలేజీ రోజుల్లో ఇదే ప్రేమ పేరుతో ఒకడు చీటింగ్ చేశాడు. అతనికి సరైన బుద్ధి చెప్పాను. అప్పటినుంచి ప్రేమ మీద నాకు నమ్మకం పోయింది' అంటూ ఘాటుగా స్పందిస్తుంది నూపుర్. "అందంగా ఉన్నావంటూ చాలామంది పొగుడుతుంటారు. అలా అనిపించుకోవడం గర్వంగా ఉంటుంది. కానీ, బాహ్య సౌందర్యానికే ప్రాధాన్యం ఇస్తూ చేసే కామెంట్లు మనసును తాకవు. ఏదో పొగిడారు కాబట్టి ఆ క్షణం నవ్వుతూ స్పందిస్తా! కానీ, మానసిక సౌందర్యమే ప్రధానమైనది. దాన్ని అర్థం చేసుకున్నవాళ్లు ప్రత్యేకంగా కితాబు ఇచ్చి మన ప్రతిస్పందన ఆశించరు" అంటుంది నూపుర్.

## హీరోగా అనిరుధ్ రవిచందర్..
## దర్శకుడు ఎవరో తెలుసా?



ఇప్పటికిప్పుడు సౌత్‌లో టాప్ మ్యూజిక్ డైరెక్టర్ ఎవరయ్యా అంటే మ్యూజిక్ లవర్స్ ఠక్కున చెప్పే పేరు అనిరుధ్ రవిచందర్. కోలీవుడ్‌లోనే కాదు ఇతని డిమాండ్ పక్క వుడ్‌లలోనూ మామూలుగా లేదు. ఓ వైపు పాటలతో పిచ్చెక్కిస్తూనే.. మరోవైపు నేపథ్య సంగీతంతో గూస్‌బంప్స్‌కు అసలు సిసలైన నిర్వచనం తెలుపుతున్నాడు. మరీ ముఖ్యంగా ఈ మధ్య కాలంలో అనిరుధ్ నేపథ్య సంగీతం గురించి మాట్లాడని సినీ ప్రేక్షకుడు లేడు. హీరోలకు ఆయనిచ్చే ఎలివేషన్ మ్యూజిక్‌కు అభిమానులు చొక్కాలు చింపుకుని చిందులేస్తున్నారు. విక్రమ్‌లో కమల్‌కు, జైలర్‌లో రజనీకు అనిరుధ్ ఇచ్చిన మాస్ మ్యూజిక్‌కు తమిళ తంబిలే కాదు.. తెలుగు కుర్రాళ్లు సైతం పిచ్చ పిచ్చగా ఎంజాయ్ చేస్తున్నారు.ప్రస్తుతం అనిరుధ్ క్రేజ్ హీరోలకు ఏమాత్రం తగ్గకుండా ఉంది. ఆయన బయట కనిపిస్తే జనాలు వెర్రెత్తిపోతున్నారు. ఈ క్రేజ్ దృష్ట్యా అనిరుధ్ హీరోగా ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతున్నట్లు కోలీవుడ్ మీడియాలు కోడై కూస్తున్నాయి. సెన్సేషనల్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ అనిరుధ్ కోసం ఓ కథను సిద్ధం చేశాడట. అంతేకాకుండా లోకేష్ సినిమాలకు పనిచేసే స్టంట్ మాస్టర్‌లు అన్బరవీలు ఈ సినిమాను డైరెక్ట్ చేయబోతున్నారట. అన్ని కుదరితే వచ్చే ఏడాది ఈ సినిమా పట్టాలెక్కే చాన్స్ ఉందని సమాచారం. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ.. ఈ వార్త సోషల్ మీడియాను ఊపేస్తుంది. అంతేకాకుండా ఈ సినిమా మొత్తం యాక్షన్‌తో నిండిఉండనుందట. యాక్షన్ నేపథ్యంలోనే లోకేష్ కూడా కథను రాసుకున్నాడట. ప్రస్తుతం చెన్నైలో ఇదే హాట్‌టాపిక్ అయింది. నలుగురు కలిసి స్క్రీన్‌పైన ఎలాంటి విధ్వంసాలు సృష్టిస్తారో అని అప్పుడు తమిళ తంబీలు తెగ ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.




## ఇజ్రాయెల్‌లో చిక్కుకుపోయిన
# బాలీవుడ్ నటి

ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య భీకర యుద్ధం జరుగుతోంది. ఈ మారణహోమంలో ఇప్పటికే ఇరుదేశాల్లో 500 మందికి పైగా దుర్మరణం చెందగా.. వేలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. రాకెట్ కాల్పులు, సైరన్ శబ్దాలతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ఇరు దేశాల్లో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. వేలాదిమంది భారతీయ విద్యార్థులు కూడా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే బాలీవుడ్ నటి నుస్రత్ భరోచా కూడా ఇజ్రాయెల్‌లో చిక్కుకుపోయిందన్న వార్త ఇప్పుడు సంచలనంగా మారింది. హైఫా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ కోసం ఇజ్రాయెల్ వెళ్లిన నుస్రత్ భరోచా శనివారం మధ్యాహ్నం 12.30 గంటల వరకు తన టీమ్‌తో టచ్‌లో ఉంది. ఆ తర్వాత ఆమె నుంచి సమాచారం లేదని.. తనతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయని నుస్రత్ టీమ్ సభ్యుల్లో ఒకరు తెలిపారు.

చివరి సారిగా నుస్రత్‌కు, ఆమె టీమ్‌కు సంభాషణ జరిగినప్పుడు ఆమె బేస్మెంట్లో అందరితో పాటు సురక్షితంగా ఉన్నట్లు చెప్పారని అన్నారు. ఆ తర్వాత నుస్రత్ నుంచి ఎలాంటి కమ్యూనికేషన్ లేదని చెప్పారు. ఈ విషయం తెలిసి నుస్రత్ ఫ్యాన్స్ కంగారు పడిపోయారు. ఈ క్రమంలో ఆమె సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం సహాయంతో నుస్రత్ ఎయిర్‌పోర్టుకు చేరుకుందని సమాచారం. అంతేకాదు మరికాసేపట్లో భారత్‌కు రాబోతుందని తెలుస్తోంది.నుస్రత్ తెలుగులో శివాజీతో కలిసి తాజ్‌మహల్ సినిమా చేసింది. తెలుగులో ఒక్క సినిమా మాత్రమే చేసింది. హిందీలో ప్యార్ కా పంచనామా, సోనూ కే టిట్లు కీ స్వీటీ, డ్రీమ్ గర్ల్ వంటి సినిమాలో అక్కడ మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. చివరిగా నుస్రత్ అకేలి సినిమాలో కనిపించింది. ప్రస్తుతం ఆమె నటించిన చోరీ-2 రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.

# వంద కోట్లు దాటేసిన
# గుంటూరు కారం బిజినెస్..



ఇంకా మూడ్నెళ్లకు పైగా ఉన్న గుంటూరు కారం సినిమాపై జనాల్లో మాములు అంచనాల్లేవు. ఈ సారి సంక్రాంతికి బాక్సాఫీస్ బద్దలైపోవడం ఖాయమని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. గురూజీ సైతం మహేష్‌బాబును ఊరమాస్‌గా చూపించబోతున్నాడట. ఇన్ని రోజులుగా కాస్త సాఫ్ట్ కార్నర్ ఉన్న రోల్స్ చేసిన మహేష్.. ఈ సారి మాస్‌తో పిచ్చెక్కించడానికి రెడీ అయిపోతున్నాడు. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ గట్రా ఫ్యాన్స్‌ను ఓ రేంజ్‌లో ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమా ఆర్నెళ్ల ముందే సంక్రాంతి స్లాట్‌ను బుక్ చేసుకుని అదే దిశగా పరుగులు పెడుతుంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ నిర్విరామంగా షూటింగ్‌ను జరుపుతున్నారు.ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా బిజినెస్ లెక్కలు ఒక్కొటి బయటకు వచ్చి సంచలనం రేపుతున్నాయి. ఆ మధ్య దిల్‌రాజు ఈ సినిమాను ఒక్క నైజాం రైట్స్‌నే రూ.40 కోట్ల పెట్టి కొన్నాడని న్యూస్ తెగ హల్ చల్ చేసింది. తాజాగా ఈ సినిమా ఓవరల్ బిజినెస్ చూస్తే కళ్లుచెదరడం ఖాయం. ఇక ఈ సినిమా ఓవరల్ బిజినెస్ అక్షరాల రూ.120 కోట్లు. ఒక రీజినల్ సినిమాకు ఈ రేంజ్ థియేట్రికల్ బిజినెస్ అంటే మాములు విషయం కాదు. పైగా అతడు, ఖలేజా వంటి క్లాసిక్స్ తర్వాత వీళ్ల కాంబోలో సినిమా తెరకెక్కుతుండటంతో డిస్ట్రిబ్యూటర్‌లు ఎంత రేటైనా పెట్టడానికి రెడీగా ఉన్నారట. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో మహేష్‌కు జోడీగా శ్రీలీల, మీనాక్షీ చౌదరీలు నటిస్తున్నారు. థమన్ స్వరాలందిస్తున్నాడు. ఇప్పటికే ఓ పాటను రెడీ కూడా చేశాడట. దసరా సందర్భంగా ఈ పాటను రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. హారికా అండ్ హాసినీ క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధా కృష్ణ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.

# కౌన్ బనేగా ఉప్పల్ ఎమ్మెల్యే

**- బీఆర్ఎస్ నుంచి బండారి లక్ష్మారెడ్డి ఇప్పటికే ఖరారు - కాంగ్రెస్, బీజేపీలో ఇద్దరేసి అభ్యర్థుల మధ్య టిక్కెట్ రేసు**
**- కాంగ్రెస్ నుంచి రాగిడి లక్ష్మ రెడ్డి, తవిడబోయిన గిరిబాబు - బీజేపీ నుంచి ఎన్వీఎస్ఎస్ తో పాటు గడ్డం సాయి కిరణ్**

**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో )**

రంగారెడ్డి జిల్లా పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప్పల్ ఒకటి. అంతేకాకుండా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న 24 నియోజకవర్గాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. మరోవైపు ఈస్ట్ హైదరాబాద్ లో కీలకమైన నియోజకవర్గంగా ఇప్పటికే ఉప్పల్ ఘనత వహించింది. అయితే బీఆర్ఎస్ తరపున ప్రస్తుతం భేతి సుభాష్ రెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. మరోవైపు త్వరలోనే కాంగ్రెస్ తమ అభ్యర్థిని ప్రకటించనుంది. బీజేపీ సైతం బలమైన అభ్యర్థి కోసం మరింత పరిశీలన చేస్తోంది. ఈ క్రమంలోనే ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో ఆయా పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది.

**గ్రేటర్ కాంగ్రెస్ ఉప్పల్..**



కాంగ్రెస్ పార్టీ తరపున ఉప్పల్ టిక్కెట్ కోసం రాగిడి లక్ష్మారెడ్డి తో పాటు సీనియర్ నాయకుడు తవిడబోయిన గిరిబాబు టిక్కెట్ రేసులో ఉన్నారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎక్కువగా టిక్కెట్లు కేటాయిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పార్టీ టిక్కెట్ కేటాయింపు విధానాన్ని ప్రకటించారు. ఒకవేళ బీసీ నినాదం అమలు చేస్తే బీసీ నేత, గంగపుత్ర సామాజికవర్గానికి చెందిన తవిడబోయిన గిరిబాబుకు టిక్కెట్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ఫిషర్ మెన్ కాంగ్రెస్ తరపున ఉప్పల్ ఎమ్మెల్యే బరిలో తవిడబోయిన గిరిబాబు నిలబడటం లాంఛనమే. గతంలోనూ రెండు సార్లు రామంతపూర్ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేయడం ఆయనకు అదనపు బలంగా నిలవనుంది.

**ఉప్పల్ బీజేపీ..**



2014లో బీజేపీ తరపున ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఎమ్మెల్యేగా పనిచేశారు. 2018లో బీఆర్ఎస్ అభ్యర్థి భేతి సుభాష్ రెడ్డి చేతులో ఓటమిపాలయ్యారు. ఈసారి ఉప్పల్ బీజేపీలో మరో యువ నేత, గడ్డం సాయికిరణ్ టిక్కెట్ రేసులో ముందున్నట్లు కషాయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఉప్పల్ నియోజకవర్గంలో సాయికిరణ్ చురుగ్గా పనిచేశారు. ఎన్నో సమాజిక సేవా కార్యక్రమాలనూ నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే బీజేపీ కూడా ఇటీవలే బీసీ నామం జపిస్తోంది. ఈ మేరకు బీసీ నాయకుడు, గడ్డం సాయికిరణ్ గంగపుత్ర వైపే అధిష్టానం మొగ్గుచూపనున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.



**బీసీ అభ్యర్థులకే జై కొడుతున్న పార్టీలు..**



ఒకవేళ కాంగ్రెస్, బీజేపీ ప్రధాన పార్టీలు తమ ఉప్పల్ అభ్యర్థులుగా తవిడబోయిన గిరిబాబు ,గడ్డం సాయికిరణ్ లకు టిక్కెట్ కేటాయిస్తే ఆయా పార్టీలు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. ఉప్పల్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కువగా ఉన్న కారణంగా, ఇక్కడ బీసీ అభ్యర్థులే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో బండారు లక్ష్మారెడ్డితో తవిడబోయిన, గడ్డం నేతలు ఆయా పార్టీల తరపున అధికార పార్టీ అభ్యర్థికి గట్టి పోటీ ఇవ్వనున్నారు. అదే జరిగితే తొలిసారిగా ఉప్పల్ గడ్డ మీద ఓ బీసీ నేత ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది.



# చెట్లు నరికినందుకు రూ.10వేలు జరిమానా

**బోడుప్పల్ భవాని నగర్ లో కొండల్ రెడ్డి అనే వ్యక్తికి జరిమానా**
**నీడనిచ్చే చెట్లను నరికితే ఎంతటి వారైనా గానీ సహించేది లేదు**
**అటవీశాఖ అధికారులు**



**బోడుప్పల్ (ప్రశ్న న్యూస్)** పర్యావరణ సంరక్షణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం హరితాహారం విషయంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారులు కఠినంగా ఉండాలని ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. ఈ క్రమంలోనే అనుమతి లేకుండా చెట్లను నరికితే సీరియస్‌గా రియాక్ట్ అయ్యి, భారీ జరిమానాలు విధిస్తున్నారు ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని నగర్ లో కొండల్ రెడ్డి అనే వ్యక్తికి చెట్లను నరికినందుకు రూ. 10వేలు జరిమానా విధించారు అధికారులు. వివరాల్లోకి వెళితే బోడుప్పల్ బంగారు మైసమ్మ గుడి నుండి గవర్నమెంట్ స్కూల్ వెళ్లే దారిలో పచ్చగా పెరుగుతున్న చెట్లను సగానికి పైగా నరికి వేశారు కేవలం కొమ్మలు నరకకుండా మొదలుకంటా నరికివేయడం తో సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు భవాని నగర్ లోని కొండల్ రెడ్డి అనే వ్యక్తికి రూ.10 వేలు జరిమానా విధించారు కార్పొరేషన్ లో రోడ్ల వెంబడి ఉన్న చెట్లు రోజూ ఎక్కడో చోట నరికివేస్తూ పర్యవరణానికి హాని కలిగిస్తున్నా ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటాం అంటూ అధికారులు తెలిపారు.

# విద్యార్థినిపై ప్రిన్సిపల్ రేణు కర్కశత్వం

**- పాఠశాలకు రావడం లేదంటూ ఆగ్రహంతో ప్రిన్సిపల్ రేణు దాడి**
**- తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో విద్యార్థిని కుటుంబం**
**- తన తండ్రి మరణించాడంటూ వేడుకున్నా వినని ప్రిన్సిపల్**
**- వెంకట్‌రావు మెమోరియల్ స్కూల్ ప్రిన్సిపల్ తీరు సిగ్గుచేటు**
**- ప్రిన్సిపాల్ పై కేసు నమోదుకు విద్యార్థి సంఘాల డిమాండ్**









**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** విద్యార్థులకు సంయమనంతో విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులపై కర్కశత్వంతో విద్యార్థులపై దాడులకు ఉపక్రమించడం సిగ్గుమాలిన చర్య అని పలువురు తల్లిదండ్రులు ముక్కున వేలేసుకుంటున్నారు. లాల్‌దర్వాజలోని వెంకట్‌రావు ఎయిడెడ్ మెమోరియల్ హైస్కూల్‌లో వైష్ణవి అనే అమ్మాయి నాల్గవ తరగతి చదువుకుంటుంది. ఈ క్రమంలో వైష్ణవి తండ్రి దురదృష్టవశాత్తు జూలైలో మరణించాడు. దీంతో దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిన చిన్నారి వైష్ణవి కుటుంబం ఏం చేయాలో తోచక పుట్టెడు దుఃఖంలో ఉండగా విద్యార్థిని వైష్ణవి నెల రోజుల పాటు పాఠశాలకు హాజరు కాలేదు. అనంతరం అక్టోబర్ 04వ తేదీన విద్యార్థిని వైష్ణవి తన సోదరితో పాఠశాలకు వెళ్లింది. చిన్నారి వైష్ణవిని ప్రధానోపాధ్యాయురాలు రేణు ఈడ్చుకెళ్లి ఇన్ని రోజులు పాఠశాలకు ఎందుకు రాలేదంటూ విచక్షణారహితంగా కర్రలతో చిన్నారి వీపుపై, తొడలపై, చేతులపై విపరీతంగా గాయపర్చింది. తన తండ్రి మరణించాడని ఎంతగా వేడుకున్నా మానవత్వం లేని ప్రిన్సిపల్ రేణు అదేపనిగా విద్యార్థిని వైష్ణవిని విపరీతంగా గాయపర్చింది. ఇంతకంటే నీతిమాలిన చర్య మరోటి ఉండదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేసేది లేక విద్యార్థిని తల్లి బిందు మొగల్పుర పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఇటీవల ఓ విద్యార్థి సరిగా చదవడం లేదంటూ ఓ పాఠశాలలో ఉపాధ్యాయురాలు పలకతో అతని తలపై మోదడంతో చిన్నారి విద్యార్థి మృతిచెందిన అత్యంత హృదయ విదారక ఘటన మరువక ముందే లాల్‌దర్వాజలోని వెంకట్‌రావు ఎయిడెడ్ స్కూల్‌లో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోకజ్ఞానం తెలియని ఇలాంటి పసి పిల్లలపై ఉపాధ్యాయులు ఈ విధంగా దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. వెంటనే సదరు వెంకట్‌రావు ఎయిడెడ్ మెమోరియల్ పాఠశాల ప్రిన్సిపల్ రేణుపై జిల్లా విద్యాశాఖ అధికారులు, పోలీసులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# న్యాయసేవలకు ఎవరూ దూరం కావొద్దు



ఖమ్మం(ప్రశ్న న్యూస్) సమాజంలో ఏ ఒక్కరూ న్యాయసేవలకు దూరం కావొద్దని, సాయం అవసరమైన వారికి సహకారం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘం నూతన అధ్యక్షుడు, మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి కాళ్లూరి ప్రభాకర్రావు అన్నారు. ఇటీవల జరిగిన న్యాయమూర్తుల సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఖమ్మంలో ఆయనను ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్రావు మాట్లాడుతూ జూలూరుపాడు మండలం గుండెపూడిలో జన్మించానని గుర్తుచేశారు. వచ్చే జాతీయ లోక్‌అదాలత్ లోఎక్కువ కేసులు పరిష్కరించేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

న్యాయమూర్తి పట్టాభి రామారావు, హైకోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చెంగల్వ కల్యాణ్, కార్యదర్శి దేవేందర్, పోట్ల జయసింహా, రావులపాటి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు జైపాల్రెడ్డి, బలరామ్ చౌదరి, యల్లంకి పుల్లా రావు, రేపాకుల నాగే శ్వరరావు, జి. రవిచంద్ర శేఖర్, కొండపల్లి శ్యామ్, కేతేపల్లి వినోద్, సీతారామారెడ్డి, శేషగిరి రావు, నంచర్ల మురళీ, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతల సొంతానికి జీహెచ్ఎంసీ నిధులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** జీహెచ్ఎంసీ నిధులను బీఆర్ఎస్ నేతలు సొంతానికి వాడుకుంటున్నారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ... మున్సిపల్ కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎమ్మెల్యే రాజసింగ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సర్కారు రాజకీయాలను అవినీతి మయం చేసిందని రాజసింగ్ ఆరోపించారు. సీఎం కేసీఆర్ అవినీతి పాలన, కుటుంబ పాలన తెలంగాణను అప్పుల పాలు చేశాయని ధ్వజమెత్తారు. మున్సిపల్ కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లులు చెల్లించాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ జీహెచ్ఎంసీ నిధులను బీఆర్ఎస్ నేతలు సొంతానికి వాడుకుంటున్నారని విమర్శించారు. జీహెచ్ఎంసీ నిధులను కేసీఆర్ సర్కార్ ఎన్నికల కోసం వాడుకోవాలని ప్లాన్ చేసిందని ఆరోపించారు. జీహెచ్ఎంసీలో అభివృద్ధి పనులు చేయకుండా ఎన్నికలకు వెళ్ళితే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రజలు తరమికొడతారన్నారు. ధనిక రాష్ట్రమని పదే పదే చెప్పే సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించటం లేదని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లకు నిధులు చెల్లించకపోవటం వలన నగరంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని రాజాసింగ్ పేర్కొన్నారు. కార్పొరేషన్ కు సంబంధించిన అత్యవసర పనులకు సంబంధించిన బిల్లులు ఇంతవరకు చెల్లింపులు జరగలేదని చెప్పారు. పలుసార్లు అధికారులతో నగర మేయర్ తో చర్చించినప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని కాలయాపన చేస్తున్నారని రజసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లుకు విడుదల చేకపోతే కార్యాలయం ముందు వినూత్న నిరసన చేపడతామని చెప్పరు.

అక్కడే వంట వర్పు కూడా ఏర్పాటు చేసి నిరసనను తెలుపుతా మని చెప్పారు. వెంటనే చర్యలు తీసుకొని బిల్లులు చెల్లించని ఎడల ఆందోళనలు తీవ్ర రూపం చేస్తామని వివిధ విభాగాల్లో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు కూడా ఇదివరకు తమ నిరసన తెలిపారని రాజాసింగ్ చెప్పారు. పనులు నిలిపివేసి నిరసన తెలియజేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో బాధపడుతుంటే ఆస్పత్రిలో చేర్పించకుండా ఫామ్ హౌస్ లో ఉంచడం ఏమిటని రాజాసింగ్ ప్రశ్నించారు. సీఎం ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోకుండా రాష్ట్ర మంత్రులు సుడిగాలి పర్యటన చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎవరికి వారే సీఎం పదవి కోసం పోటీ పడుతున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో ఉద్యోగాల కోసం దొంగ నోటిఫికేషన్లు వేసి నిరుద్యోగులను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలు వెల్లడించిన అందులో అభ్యర్థులకు న్యాయం జరగలేదని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పట్టం కడతారని ఎమ్మెల్యే రాజాసింగ్ జోష్యం చెప్పారు.

# భారీ అక్రమ షెడ్ నిర్మాణం

**- బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు**
**- ముడుపులు తీసుకొని అక్రమ నిర్మాణాలకు సై అంటున్న అధికారులు**
**- బేగంపేట సర్కిల్ అధికారులకు అవినీతి అక్రమాలే**
**- వై ఎం సి ఏ లో అక్రమాంతస్తు అక్రమ షెడ్**
**- జోనల్ కమిషనర్ అక్రమాలపై చర్యలు తీసుకోరా.?**



**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** బేగంపేట సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్న సర్కిల్ అధికారులు కళ్ళు మూసుకుని మౌనం వహించడం లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ వైఎంసిఏ లో అక్రమ అంతస్తు, షెడ్ నిర్మాణం జరుగుతుంటే రెండు నోటీసులు ఇచ్చి ఇప్పటివరకు కూల్చి వేయకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరి స్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో అక్రమంగా అంతస్తు, భారీ షెడ్డు నిర్మాణం చేపడుతున్నారు. చిన్నపాటి ఇల్లు నిర్మిస్తే గద్దల వాలిపోయే మున్సిపల్ అధికారులు, సిబ్బంది. భారీ షెడ్ నిర్మాణం చేపడితే కనీసం దాని వైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. బేగంపేట సర్కిల్ పరిధిలో పేదా వాళ్ళకు ఒక న్యాయం, పెద్దవాళ్ళకు ఒక అన్యాయమా.? అని ప్రజలు గుసగుస లాడుతున్నారు. మున్సిపల్ సిబ్బందికి అమ్యామ్యాలు అప్ప జెప్పడంతో అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరి స్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అవినీతికి అడ్డాగా**
**బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు**

అక్రమ నిర్మాణాల మీద బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించడం మానివేశారని ముందుగానే అక్రమ నిర్మాణదారులు అధికారులతో న్యాక్ ఇంజనీర్లతో ఆర్థిక ఒప్పందాలు చేసుకుంటున్నారని ఎంతమంది ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన జోనల్ కమిషనర్ కూడ స్పందించే పరిస్థితి లేదని స్థానికులు ఆగవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై సాక్షాత్ జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన స్పందన లేదు అంటే ఇక ఉన్నత అధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జోనల్ కమిషనర్ కూడా స్పందించకుంటే అక్రమాలపై స్పందించేది ఎవరని.? ఇలా ఉన్నత అధికారులు మౌనం వల్ల బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి బాగా పెరిగిపోయిందని ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588